హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం

హైదరాబాదు
గురువారం
28-8-1975

THE ANDHRAPATRIKA
Regd, H/HD-231

సంపుటం : 62
సంచిక : 146
పుటలు : 6
వెల: 25 పైసలు

ఉచితంగా పుస్తకం!!!

అనేక మహాత్కార్యాలను చేసిన ఒక మహాత్కృష్టుని అద్భుత ప్రవచనాలను అందించే అందమైన పుస్తకం మీకు కావాలనుకుంటే మాకు వ్రాయండి పోస్టు ఖర్చులుకూడ మేమే భరించి ఉచితంగా పంపుతాము.

ఎస్. జాన్‌డేవిడ్, A. M. G.

పోస్టు బాక్సు—12, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలవి
బా ఫాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

వైద్య-ఆరోగ్య శాఖల కార్మిక సంఘాలకు గుర్తింపు

హైదరాబాదు, ఆగస్టు 28 : వైద్య, ఆరోగ్య శాఖల ఉద్యోగులు యూనియన్లను ఏర్పాటు చేసుకోవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ఈ ఉద్యోగుల కార్మిక సంఘాలను రద్దు చేస్తూ 1975 ఏప్రిల్‌లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆస్పత్రులలో ఉద్యోగులు 1970 లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

ఉద్యోగుల ప్రతినిధి వర్గం ఈ సందర్భంగా ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించి—పూర్వం ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పుడు ఉపసంహరించింది. వైద్య, ఆరోగ్యశాఖఉద్యోగులకార్మిక సంఘాలకిప్పుడు ప్రభుత్వగుర్తింపులభిస్తుంది

కర్నూలు పట్టణంలో ఇటీవల స్వయం ఉపాధి పథకం క్రింద విద్యావంతుడైన ఒక నిరుద్యోగి పొందిన చౌక డిపోకు మంత్రి శ్రీ డి. మునుస్వామి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

వరదలవల్ల బాధితులకు ఆంధ్రప్రదేశ్ విరాళం

హైదరాబాదు, ఆగస్టు 28 : బీహారు, ఒరిస్సా వరద బాధితులకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రు. 3 లక్షల విరాళం ప్రకటించారు.

ఇందులో రు. 2 లక్షలు బీహారు వరద బాధితులకు, ఒక లక్ష రూపాయలు ఒరిస్సా వరద బాధితులకు ఇస్తారు.

ఈ రెండు రాష్ట్రాలు వరదల్లో మునిగి ప్రజలను భీతావహం చేస్తున్నాయి. వరద బాధితులకు తోచిన రీతిగా విరాళాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ చెన్నారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 27 : ఉత్తర ప్రదేశ్ గవర్నరు డా. మర్రి చెన్నారెడ్డి ఇవాళ విమానంలో న్యూఢిల్లీ వెళ్లారు. అక్కడ నుంచి లక్నో వెడతారు. ఇవాళ వారిని కలుసుకున్న వారిలో మంత్రులు శ్రీ జి. రాజారాం, శ్రీ జె. చొక్కారావు ప్రభృతులు ఉన్నారు.



రాజధాని పాలక సంఘం మినహా స్థానిక సంస్థలలో తెలుగు వాడకం

హైదరాబాదు, ఆగస్టు 28 : ఆంధ్రప్రదేశ్‌లోని పురపాలక సంఘాలు, పంచాయతీ సమితులు, గ్రామపంచాయతీలు తమ కార్యాలయాలలో తప్పనిసరిగా తెలుగు భాషను ఉపయోగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ ఉత్తర్వు తక్షణం అమలులోకి వస్తుంది. హైదరాబాదు పురపాలక సంఘానికి మాత్రం ఇది వర్తించదు.

పురపాలక సంఘాలు, పంచాయతీసమితులు, గ్రామ పంచాయతీలు ఉత్తరప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే జరపాలని, కార్యాలయాల నుంచి కార్యాలయాలకు జరిపే ఉత్తరప్రత్యుత్తరాలు గాని, ప్రజలతో జరిపే ఉత్తరప్రత్యుత్తరాలు గాని పూర్తిగా తెలుగులోనే వుండాలని ఉత్తర్వు చేశారు.

ఇటువంటి వ్యవహారాలకు ఎట్టి పరిస్థితిలోను ఇంగ్లీషు ఉపయోగించకూడదని కూడా ఈ ఉత్తర్వులో పేర్కొన్నారు.

హైదరాబాదు, ఆగస్టు 27: శ్రీ జయంత్ పటేల్ (కలకత్తా) వారికి హైదరాబాద్ విద్యుత్ పరికరాల విభాగాల తయారుకు కేంద్రప్రభుత్వం లైసెన్సు ఇచ్చినది.

హెయిలీ సెలాసీ మృతి

అడ్డిస్ అబాబా, ఆగస్టు 27: ఇథియోపియా మాజీ చక్రవర్తి హెయిలీ సెలాసీ మృతి చెందారు. ఆయనకు 83 ఏండ్లు.

గత సంవత్సరమే ఈయనను సింహాసనం నుంచి దించి వేశారు. అంతకుముందు 57 ఏండ్లు ఈయన ఏకఛత్రాధిపత్యం చెలాయించారు.

ఈయన నిద్రలోనే మరణించి వుండటం ఒక సేవకుడు గమనించాడు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సస్పెన్షన్

విశాఖపట్నం, ఆగస్టు 27 : ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసరుగా వున్న డాక్టర్ ఎం. ఆర్. చక్రవర్తిని సస్పెండు చేయాలని సిండికేటు నిశ్చయించింది.

ఆ వారం ఆయనకు సస్పెన్షన్ ఉత్తరువు ఈ ఉదయం అందజేయబడింది.

ప్రొఫెసర్ చక్రవర్తిపై కొన్ని ఆరోపణలు వచ్చాయి. వాటిని గురించి దర్యాప్తు చేయటానికి ఒక సంఘాన్ని కూడా నియమించారు. (పి.టి.ఐ.)

హైదరాబాదు, ఆగస్టు 27 : ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల ఉద్ధరణకూ, స్త్రీ, బాల సంక్షేమానికీ నిర్వహించబడుతున్న కార్యక్రమాలను పరిశీలించటానికి టీహార ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంఘం 29న హైదరాబాద్ వస్తున్నది. నీరిక్కడ మూడు రోజులు వుంటారు.

రైతు, కూలీ, వృత్తి పనివారల ఋణ విముక్తికి ఆర్డినెన్సు

హైదరాబాద్, ఆగస్టు 27 : ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయదారులకు, భూవసతి లేని కూలీలకు, వృత్తి పనివారికి రుణాల బాధ లేకుండా చేసేందుకు ఒక ఆర్డినెన్స్ జారీ అయిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

ఆగస్టు 26 నుంచి అమలుపరచే ఈ ఆర్డినెన్స్ ప్రకారం—వ్యవసాయదారు లనుండి, కూలీల నుంచి, వృత్తి పనివారి నుంచి రుణాలు వసూళ్లు చేసుకోవడానికి రుణదాతలు కోర్టులకు వెళ్లనా ప్రయోజనం వుండదు. అప్పులపై ఒక సంవత్సరం వరకు రుణదాతలు వడ్డీనరబంధమైన ఎలాంటి చర్యలు తీసుకోడానికీ వీలు కాకుండా ఈ ఆర్డినెన్సు ఉపయోగపడుతుంది. అవసరం అనుకుంటే—ప్రభుత్వం ఈ కాలాన్ని మరో ఏడాది పొడిగించవచ్చు.

ఈ క్రింది తెగలకు చెందిన రైతులకు ఈ ఆర్డినెన్సు రక్షణ కల్పిస్తుంది: షెడ్యూల్డు జాతివారు కాకపోతే—ఒక హెక్టారు పల్లపు భూమి, రెండు హెక్టార్లు మెరక భూమి వున్న వారికి, షెడ్యూల్డు జాతి వారయితే రెండు హెక్టార్లు పల్లపు భూమి, నాలుగు హెక్టార్లు మెరక భూమి వున్న వారికి ఈ ఆర్డినెన్సు క్రింద రుణాల బాధ వుండదు.

వృత్తి పనివారు— వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు తయారు చెయ్యడం గాని, వాటిని రిపేరు చెయ్యడం గాని జీవనాధారంగా కలవారు. తాము స్వయంగా గాని, కుటుంబ సభ్యులంతా కలసిగాని గ్రామాల్లో ఈ పనులు నిర్వర్తించే వారు.

భూవసతి లేని కూలీ— పొలాల్లో పనులు చేసుకుంటూ జీవించే వారు. కాయకష్టం వల్ల లభించే ఆదాయం తప్పితే వేరే ఏ ఆధారం లేనివారు. ఈ కూలీలు ఆర్డినెన్సు క్రిందకు వస్తారు.

సహకార సంఘాలకు, భూమి తనఖా బాంకులకు, రాష్ట్ర— కేంద్ర ప్రభుత్వాలకు బాంకులకు, వ్యవసాయ ఆర్థిక సహకార సంస్థలకు ఈ తెగవారు రుణపడి వుంటే— ఈ రుణాలు ఆర్డినెన్సు క్రిందకు రావు. అంతేకాకుండా ఇంటి అద్దె బకాయి వున్నా స్థిరాస్తులకు సంబంధించిన లావాదేవీల్లో బాకీలున్నా—ఈ రుణాలు ఆర్డినెన్సు క్రిందకు రావు.

వ్యవసాయదారుడు, కూలీ, వృత్తిపనుల వారికి బాకీలున్న వారిపై తీసుకునే చట్టసంబంధమైన చర్యలకు ఈ ఆర్డినెన్సు అడ్డురాదు.

రుణదాత వ్యవసాయదారుడుగా గాని, కూలిగాని, వృత్తి పనులకు సంబంధించిన వారు గాని కానప్పుడు మాత్రమే ఈ ఆర్డినెన్సు పని చేస్తుంది.

వెలుపలి గుండెతో విచిత్ర బాలుని జననం

ఫిలడల్ఫియా, ఆగస్టు 27: శరీరంలోపల వుండవలసిన గుండెకాయ వెలుపలికి వ్రేలాడుతూ పుట్టిన ఒక బాలుడు ఇప్పటికి 17 రోజులుగా డాక్టర్ల అంచనాలను కూడా తల క్రిందులు చేసి సజీవంగా వున్నాడు.

17 రోజుల క్రితం ఇక్కడి పిల్లల ఆసుపత్రిలో ఇతను పుట్టాడు. పుట్టినప్పుడు గుండె బయటికి వ్రేలాడుతూ వుంది. డాక్టర్లు అప్పుడే అతను రెండురోజులకన్న ఎక్కువ బతకడని పెదవి విరిచేశారు.

ఈ బాలుడికి అతని తల్లి క్రిస్టఫర్ హాల్ అని పేరు పెట్టుకుంది. తన కుమారుణ్ణి ఎలాగయినా బ్రతికించవలసిందిగా ఆవె దేవుడికి అతను పుట్టిన క్షణంనించీ మొక్కులు మొక్కుతూనే వుంది.

ఇప్పుడా పిల్లవాడు నెమ్మదిగా కోలుకుంటున్నాడు. అతని బరువు, బలం కూడా క్రమంగా పెరుగుతోంది.

అతల్లి తన కుమారుడిని బ్రతికించినందుకు దేవుడికి ధన్యవాదాలు అర్పిస్తోంది.

ఇలా గుండె బయటికి వ్రేలాడుతూ ఇంతవరకూ 200 మంది పిల్లలు పుట్టగా వారిలో ఏ ఒక్కరూ రెండు రోజుల కన్న ఎక్కువ బ్రతకలేదట!

డాక్టర్లు బయటికి వేలాడుతున్న ఆతని గుండెను చర్మంచేసి కప్పి వుచ్చారు. గుండెదగ్గర మూపురంలా వున్న ఆ ఎత్తు తప్ప తక్కిన అన్ని విషయాలలోనూ ఈ బాలుడు బాగా ఆరోగ్యంగావున్న తక్కిన పిల్లల లాగానే వున్నాడట!

ఈ బాలుడు బాగా బలంగా వున్నాడని, అయినప్పటికీ అతను ఇంకాఎన్నో గండాలు ఎదుర్కోవలసి వుంటుందని అతనికి ఆపరేషన్ చేసిన వైద్యుల బృందం నాయకులు డా. నరేష్ సి. సక్సెనా చెప్పారు.

ఈ అబ్బాయి ఆగస్టు 10వ తేదీన పుట్టాడు. పుట్టినప్పుడు అతని బరువు అయిదున్నర పవుండ్లు. ఇప్పుడు అతని బరువు 6.16 పవుండ్లు. అతనిగుండె సిమితంగాను, బలంగానూ కొట్టుకుంటోందని డాక్టర్లు చెప్పారు.

ఈ ఆపరేషన్ నాలుగు గంటలపేపు జరిగింది. మొదట బయటికి వచ్చిన గుండెను లోపలికి నెట్టి కుట్లువేస్తామనుకున్నారు గానీ ఆ ప్రయత్నంలో రక్తప్రసారం ఆగిపోయినందువల్ల ఆ ప్రయత్నాన్ని విరమించారు. అలాగే బయటికి వచ్చిన గుండెను కృత్రిమపు పదార్థాలతో కప్పుదామనుకున్నారు. ఆ ప్రయత్నమూ ఫలించలేదు. చివరికి అతని చర్మాన్నే తీసి ఆ గుండెపైనాట కప్పారు.

క్రిస్టఫర్‌కు ఇంకాకొన్ని ఆపరేషన్లు చేయవలసి వుంటుందని ఆయన అన్నారు. ఈ కుర్రవాడికి మరో వింత లక్షణంకూడా వున్నదని గుండెకు ఎడమ వైపున ఒకటి, కుడి వైపున ఒకటి పుండవలసిన నాళాలు రెండూ అతనికి 'కుడి' వైపునే వున్నాయని డాక్టరు చెప్పారు.

ఇతర రాష్ట్రాలవున్న సహాయార్థం ప్రత్యేక విభాగం

హైదరాబాద్, ఆగస్టు 27 : ఇతరదేశాలలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ గల తెలుగువారి విద్యా, సాంస్కృతిక సమస్యలను పరిశీలించి తగు సహాయం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని విద్యాశాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రకటించారు.

సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి ఈ విభాగానికి అధిపతిగా వుంటారు. ఈ అధికారాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవలసింది గానూ, సాంస్కృతిక సంబంధాలను సంపాదించుకోవలసిందిగానూ శ్రీ వెంకట కృష్ణారావు ఇతర దేశాలలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ గల తెలుగు వారికి విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు తెలుగు వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇట్టి ఏర్పాటు చేయవలసిన సూచించి వున్న సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావూ విద్యాశాఖలో ఇందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని అప్పట్లో ప్రకటించి వున్న సంగతి కూడ తెలిసిందే.

అధికార భాషా సంఘం మధ్యంతర నివేదిక

హైదరాబాదు, ఆగస్టు 27 : ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం త్వరలో ఒక మధ్యంతర నివేదికను సమర్పించనున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పి. టి. ఐ.కి తెలిపారు. 'అయిదుగురు సభ్యులతో ఈ సంఘం 1974 మార్చిలో నియమించబడింది. దీని పనికి రెండేండ్లు కాలపరిమితి నిర్ణయించి వున్నారు.

పంచదార పరిశ్రమకు పరపతి: జగ్‌జీవన్ రాం హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : వ్యవసాయ, నీటి పారుదల శాఖలకు సంబంధించిన పార్లమెంటు సంప్రదింపుల సంఘం పంచదార పరిశ్రమ సమస్యలతో సహా అనేక సమస్యలను చర్చించింది.

కొందరు సభ్యులు చెరుకుగడకు పంచదార పరిశ్రమల వారు ఎక్కువ ధర చెల్లిస్తున్నందువల్ల, పంచదార ఉత్పత్తి ఈ సంవత్సరం 20 శాతం పెరిగినందువల్ల అదనంగా అయ్యే ఖర్చును తట్టుకోడానికి తగిన రుణ సహాయం లభించడంలేదని ఈ సమావేశంలో చెప్పినట్లు అధికార ప్రకటన తెలుపుతోంది.

చెరుకు పండించే రైతులకు పంచదార ఫాక్టరీల వారు చెల్లించవలసిన బకాయిలు దారుణంగా పెరిగిపోతున్నాయని, ఈ ఫాక్టరీలు వచ్చే పంట తరుణానికి చేసుకొనవలసిన సన్నాహాలు కూడా చేసుకోలేని స్థితిలో వున్నాయని ఈ సభ్యులు తెలిపారు. పంచదార పరిశ్రమకు ఇక ఏమాత్రం జాప్యం లేకుండా పరపతి సమకూర్చడానికి రిజర్వు బాంకును ఒప్పించవలసిందిగా వీరు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా రిజర్వుబ్యాంకు పోయిన సంవత్సరం అనుమతించిన పరపతి పరిమితి రు. 120 కోట్లు కాగా ఈ సంవత్సరం దానిని రు. 160 కోట్లకు పెంచినదని, అయితే అదనపు రుణసహాయం కావలసిన ప్రతి పంచదార పరిశ్రమ తమకు ఎంత కావాలో తెలుపుతూ తమ బాంకుల ద్వారా నిర్ణీత దరఖాస్తును రిజర్వు బాంకునకు పంపుకోవలసి వున్నదని ఈ సమావేశంలో తెలుపబడింది.

అయితే చాలా నెలక్రితమే అనేక పంచదార పరిశ్రమలు ఈవిధంగా దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ రిజర్వుబాంకు కొన్ని దరఖాస్తులను మాత్రమే ఆమోదించినదని కొందరుసభ్యులు పేర్కొన్నారు. ఈవిధంగా దరఖాస్తులు పెట్టుకోవడమన్నది కష్టతరమైన పద్ధతి అని, దీనివల్ల కాలహరణం జరుగుతోందనీ కూడా వారు తెలియజేశారు.

వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం ఈ విషయంపై రిజర్వు బాంకుతో సంప్రదింపులు జరుపగలమని ఈ సమావేశంలో హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను తమకు ఇవ్వవలసిందిగా సభ్యులను కోరారు.

పంచదార వ్యవస్థ ఏవిధంగా అభివృద్ధిచెందిందని సభ్యులకు తెలుపబడింది. దేశంలో 1972 మార్చిలో వాక్ధర దుకాణాలు 1,25,000 వుండేవని, అవి ప్రస్తుతం 223 000 కు పెరిగాయని ఈ సమావేశంలో వెల్లడింపబడింది.

పాక్‌నుండి మరో 33 వేల బేళ్ళ ప్రత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 27: మరో 33వేల బేళ్ల పాకిస్తాన్ ప్రత్తితో ఒక భారతనౌక గత రాత్రి కరాచీ రేవుకుండి బొంబాయికి బయలు దేరిందని పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

తెలుగువారి ప్రత్యేక విభాగం

పాట్నా వరదలు: కనీవినీ ఎరుగని స్థాయిలో సహాయ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ఇంతకుముందు ఎన్నడూ కనీ వినీ ఎరుగనంత ఉధృతంగా నాళ్లయింతో వరద నీరు ప్రవహించి, అక్కడ బీహారులో వరద బాధితులను ఆదుకోడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నా సమీపంలోని బిహ్తి విమానాశ్రయంలో అపారమైన పదార్థాలు, ఇతర సరుకులతోను, సహాయ కార్యక్రమాలు నిర్వహించే సిబ్బందితోనూ విమానబలం విమానాలు అనేకం నేటి ఉదయం దిగాయి.

సహాయ కార్యక్రమాల నిర్వహణకుగాను ఈ విమానాశ్రయాన్ని తాత్కాలిక ఏర్పాటుగా సిద్ధం చేశారు. పాట్నా పౌర విమానాశ్రయంలో వరద నీరు ప్రవేశించి, అక్కడ నాశ్రయంలో వరద నీరు ప్రవేశించి, అక్కడ విమానాలు దిగడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఈ విమానాశ్రయాన్ని ఉపయోగించుకుని, ఈ విమానాశ్రయాన్ని ఉపయోగిస్తున్నారు. విమానబలం అందుబాటులో వున్న ప్రతి విమానాన్నీ వరద బాధితులకు సహాయపడే కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగిస్తోంది.

పాట్నాలో ఇంతవరకూ ఎన్నడూ ఇంత దారుణమైన వరదలు రాలేదు. అక్కరాది జనం వరదలకు గురియై అవస్థ పడుతున్నారు.

సహాయ కార్యక్రమాలను ఒక సైనిక కేంద్రానికి పరిమితం చేయకుండా, దేశం అంతటినించీ సహాయాన్ని, సిబ్బందిని ఉరికిస్తున్నట్లు రక్షణదళ ప్రతినిధి ఒకరు చెప్పారు. పడవలు, గండ్రపూడ్చడానికి ఇసుక బస్తాలు మొదలైన వాటిని చండీఘర్, కలకత్తా నగరాలనించి తీసుకుని విమాన బలం విమానాలు నిన్న రాత్రి కాన్పూర్ వెళ్ళాయి. వరద నీటి మధ్య అక్కుకుపోయిన జనం త్రాగే నీరు కూడా లేక అవస్థ పడుతున్నారు. వీరికి నుంచి నీళ్ళను కూడా ఈ విమానాలు తీసుకువెళ్ళాయి.

పాట్నా నగరంలోని పెక్కు ప్రాంతాలు ఇంకా వరద నీటిలో మునిగే ఉన్నాయి. పాట్నాకు మిగిలిన దేశంతో అన్ని విధాల సంబంధాలూ తెగిపోయి 3 రోజులైంది. వరద నీరు రోడ్డు, రైలు, విమాన మార్గాలను, టెలి కమ్యూనికేషన్లనూ త్రెంచివేశాయి.

పాట్నా విమానాశ్రయంలో ఇంకా నీరు నిలిచివుంది. కలకత్తా, పాట్నా, న్యూఢిల్లీ విమాన సర్వీసులన్నీ రద్దు చేయబడినట్లు ఇండియన్ ఏర్‌లైన్స్ అధికారి ఒకరు చెప్పారు.

ఈ శతాబ్దం చివరికి పట్టణ జనాభా 220 కోట్లకు పెరిగే ప్రమాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ఈ శతాబ్దం చివరికి పట్టణాలలో నివసించే జనసంఖ్య 220 కోట్లకు చేరుకోగలదని ప్రపంచ బాంకు వార్షిక నివేదిక హెచ్చరిస్తోంది.

1975 నాటికి పట్టణ వాసుల సంఖ్య 81 కోట్ల 90 లక్షలు మాత్రమే.

ఈ ప్రకారంగా పట్టణ జనాభా పెరిగిపోతే సమస్యలు అదే ప్రకారంగా పెరిగిపోగలవని ఈ నివేదిక తెలుపుతోంది.

1975లో వర్ధమాన దేశాలలో 20వేల జనాభా గల నగరాలు, పట్టణాలలో నివసిస్తున్న వారి సంఖ్య 30 శాతం కాగా అది 2000 సంవత్సరానికి 42 శాతం కాగలదని ఐక్యరాజ్య సమితి అంచనాలను ఉదాహరిస్తూ ఈ నివేదిక తెలిపింది. ఈ పెరిగే జనసంఖ్యలో సగంమంది గ్రామీణ ప్రాంతాలనించి మంచి ఉద్యోగాలకోసం వలసవచ్చేవారని ఈ నివేదిక తెలియ జేసింది.

వర్ధమాన దేశాలలోని గ్రామీణప్రాంతాలలో దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి తీసుకోదగు చర్యల గురించి ప్రపంచబాంకు ప్రస్తుతం అధ్యయనం జరుపుతోంది. పట్టణ ప్రాంతాల దారిద్ర్యం గురించి కూడా ప్రపంచబాంకు ఆలోచిస్తోంది. రవాణా సదుపాయాలు గృహవసతి కల్పించడానికి పట్టణ ప్రాంతాల వారికి తోడ్పడాలనే ప్రతిపాదన గురించి ఆలోచిస్తోంది.

మధ్య తరగతి ఆదాయవర్గాల వారికి గృహవసతి కల్పన పరిమితమైనదని, పేద వారికి ఇళ్ళు ఇస్తే నాటిని ఎక్కువ ఆదాయం గలవారు ఆక్రమించుకుంటారని ఈ నివేదిక తెలుపుతోంది. పట్టణాలలో రవాణాసదుపాయాలకు సంబంధించి, ఈ సందర్భంగా ప్రపంచ బాంకు ఆచరించిన విధానాన్ని ఆక్షేపిస్తూ లేక పోయినప్పటికీ పేదవారికి అవకాశాలకు భంగం కలిగించేవిధంగా తయారైనాయని ఈ నివేదిక తెలియ జేసింది. వర్ధమాన దేశాలలో కాలినడకన పోవడానికి, సైకిళ్ళు మీద వెళ్ళడానికి గల సౌకర్యాలు చాలా తక్కువగా వున్నాయని మోటారు వాహనాలకు ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యం వల్ల ఈ సదుపాయాలు సరిగా లేక పోవడమో అధికమవుతున్నాయని, వాటివల్ల ఈ పేదవారికి ఎక్కువ ఖర్చుకావడమో జరుగుతోందని ఈ నివేదిక తెలుపుతోంది.

నారు నగరం శివార్లలోకి నెట్టివేయబడుతున్నారని అక్కడ రవాణా సదుపాయాలు బాగుగా లేక పోవడమో అధికమవుతున్నాయని ఈ పేదవారికి ఎక్కువ ఖర్చుకావడమో జరుగుతోందని ఈ నివేదిక తెలుపుతోంది.

బాంగ్లాను భారత్ గుర్తిస్తూనే ఉంది

అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27: బాంగ్లాదేశ్‌ను భారతదేశం 1971 డిశంబరులో గుర్తించినప్పటి నుండి ఆ దేశంతో సాధారణ సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయి, బాంగ్లా ప్రజారిపబ్లిక్‌తో దౌత్య సంబంధాలు యథాతథంగానే ఉన్నాయి అని అధికార ప్రతినిధి ఒకరు నేడు పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

20 న తేదీన బాంగ్లా నూతన అధ్యక్షుని భారత హైకమీషనరు కలుసుకున్నారు. ఆ అనంతరం ఆ దేశం విదేశాంగ మంత్రిని చూచారు. బాంగ్లా హైకమీషనరు మన ప్రధానిని 25 న సందర్శించారు. అంతకు ముందు విదేశాంగశాఖ కార్యదర్శితో మాట్లాడారు.

బాంగ్లాలో దౌత్య కార్యాలయం ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే ఉన్నాయి. ఒక ప్రతినిధివర్గం కొద్ది రోజుల క్రితమే ఢిల్లీకి వచ్చి వెళ్ళింది.

ఏతావతా మనం బాంగ్లాదేశాన్ని గుర్తిస్తూనే ఉన్నామని తెలుస్తూనే ఉంది అని ఆ ప్రతినిధి తెలియ చేశారు.

న్యూయార్కు కాటన్

న్యూయార్క్, ఆగస్టు 27 :—	
ఓపెనింగు	52.05
క్లోజింగు	53 37

శ్రీశైలం ప్రాజెక్టుకు కేబుల్ మార్గం: రాజారాం వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 27: శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం చురుగ్గా జరిపించడానికి 'కేబుల్‌వే' నిర్మాణానికి ప్రభుత్వం యత్నం చేస్తోందని విద్యుత్ శాఖా మంత్రి శ్రీ జి. రాజారాం ఇవాళ చెప్పారు.

ఇప్పుడు ఏడాదిలో రెండు మూసాలే 'డాం' నిర్మాణంపైన పనిచేసే స్థితి ఉన్నదని, ఈ కేబుల్‌వే నిర్మాణంతో హెచ్చు రోజులు పని చేసే వీలు ఉంటుందని మంత్రి అన్నారు. ఇదిక్కి ప్రాజక్టు నుంచి ఈ పరికరాలు తెప్పించడానికి రవాణా ప్రత్యుత్తరాలు జరుగుతున్న దన్నారు.

దిగువ శీలేరులో నవంబరు నాటికి రెండు యంత్రాలు పని చేయగలవని ఆశిస్తున్నామన్నారు. 800 మెగా వాట్లు విద్యుత్తు ఇప్పుడు రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నదనీ, మాచ్‌ఖండ్ ప్రాంతంలో ఇంకా కొన్ని వానలు పడితే విద్యుత్ కోత తొంభై వంతులు తగ్గించే అవకాశం ఉన్నదన్నారు. నాగార్జున సాగర్ దగ్గిర గూడా విద్యుత్ ఉత్పత్తికి యత్నాలు జరుగుతున్నవన్నారు.

"నిద్ర రాకుండా మందిమ్మంటున్నారు ఏవన్నా పరీక్షలకి కడుతున్నారా ?"

"లేదు డాక్టారూ ! ఈ మధ్య కొత్తరూల్సు వచ్చినయ్‌గా, ఆఫీసులో తిన్నగా పని చెయ్యడానికే !"

పంచదార పరిశ్రమకు పరపతి: జగ్‌జీవన్ రాం హామీ

తూ. గో. జిల్లాలో రు. 1.5 కోట్లతో గిరిజనాభ్యుదయ పథకం

కాకినాడ, ఆగస్టు 27: తూర్పుగోదావరి జిల్లాకు 1 కోటి, 50 లక్షల రూపాయలు ఖర్చయ్యే సమగ్ర గిరిజనాభ్యుదయ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం త్వరలో మంజూరు చేయగలదని తెలుస్తోంది.

ఈ పథకం వల్ల అడ్డతీగల, రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి గిరిజనాభ్యుదయ మండలాలు ప్రయోజనం చేకూరగలదని జిల్లా కలెక్టర్ శ్రీ ఎ.గోపించరాజన్ చెప్పారు.

ఈ పథకం క్రింద వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబడతాయని ఆయన తెలిపారు.

అడ్డతీగల, రాజవొమ్మంగి ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి అవసరాల గురించి అంచనా వేయడానికి గాను ఆ ప్రాంతాలలో పర్యటించిన భారత గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అధికారుల సమావేశంలో నిన్న మాట్లాడుతూ ఆయన పై విషయం తెలియజేశారు.

అడ్డతీగల, రాజవొమ్మంగి గిరిజన ప్రాంతాలలో విద్యుద్దీకరణపై ఒక పథకాన్ని రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి భారత గ్రామీణ విద్యుదీకరణ సంస్థకు సమర్పించి వున్నది. ఈ పథకం ప్రకారం 62 లక్షల రూపాయల ఖర్చుతో 71 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సమకూర్చబడుతుంది.

సమగ్ర గిరిజనాభ్యుదయ పథకం త్వరలో మంజూరయ్యే సూచనలు కనబడిస్తున్నాయి. కనుక, ఈ ప్రాంతంలో అనేక లబ్ధిదారి పథకాలు చేపట్టవచ్చునని జిల్లా కలెక్టర్ ఈ సమావేశంలో అన్నారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి సమర్పించిన పథకం కూడా త్వరలో మంజూరు కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



మరణము

నాతండ్రిగారైన
శ్రీ వల్లభనేని వెంకట్రామయ్యగారు
23—8—75వ తేదీ స్థిరవారం పగలు గం. 3—40 ని.లకు స్వర్గస్థులైనారు.
తేది 2—9—75 జయవారం రోజున పెద్ద ఖర్మ గుడ్లవల్లేరు గ్రామంలో నా స్వగృహమందుజరుగును గన తెలియజేయదగినవారు.

ఇట్లు, కుమారుడు,
వల్లభనేని పాండురంగారావు
గుడ్లవల్లేరు, 26—8—75

మెడికల్ ఎంట్రెన్స్ (ఆఖరు బ్యాచ్)
క్లాసులు ఆగస్టు 30నుండి, హాస్టలు గలదు
పాత విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు 1-9-75నుండి
ఇంటర్ (మార్చి & అక్టోబర్) అన్ని గ్రూపులలో సీట్లు గలవు.
శాంతా కాలేజి ఫోన్ : 21522 గుంటూరు—2
లాబ్ & లైబ్రరీ గలవు. పి. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్.

హోమియోపతి

హోమియోపతి ద్వయిధాపము తెలుగులో చదువుకోండి. వివరములకు— ఇండియన్ బుక్‌స్టాల్స్ ఆన్ హోమియోపతి, (సెకండ్‌ఫ్లోర్) 3/186, పంపుంట్ రోడ్, మద్రాసు — 600002.

విజయవాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

డిటి 28 (కాంట్రాక్టరుకు నిడిభాగములు నిర్మించు చేయుటకు నిర్ణీత పారములలో సీలు వేసిన టెండర్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ వారికి 11—9—75 సా. 3 గంటల లోపు అందునట్లు కోరడమైనది. వాటిని అదేరోజు సా. 4 గంటలకు తెంచెదరు.

టెండరు పారములను రు.5—00 చొప్పున చెల్లించి పొందవలెను. కారణము చూపకుండా ఏ టెండరునైనను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు కాంట్రాక్టు కమిటీ హక్కు కలిగియున్నది.

(సం.) జి. పి. రావు,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

దక్షిణ మధ్య రైల్వే

(విజయవాడ - నిడదవోలుల మధ్య జంట రైలు మార్గం)

టెండరు నోటీసు నెం. EE/3/75

ఈ క్రింది నమూనాలకు విడివిడిగా సీలు వేసిన టెండర్లను 24.9.1975 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు విజయవాడ మరియు నిడదవోలుల మధ్య జంట రైలు మార్గ నిర్మాణ డివిజనల్ ఇంజనీరుదారు కోరుచున్నారు.

వరుస నెంబరు	పని వివరము	నమూనా విలువ	ధరావతు సొమ్ము
1.	మాచవరంలో టైప్ 1—రెండు యూనిటు మరియు టైప్ II—ఒక యూనిట్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.	రు. 28,000	రు. 700
2.	ఏలూరులో టైప్ 1—ఎనిమిది యూనిట్లు, టైప్ II—నాలుగు యూనిట్లు మరియు టైప్ IV—ఒక యూనిట్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.	రు. 1,52,000	రు. 3800
3.	తాడేపల్లిగూడెంలో పల్లపు ప్రాంతమును పూరించడంతో బాటు టైప్ 1—16 యూనిట్లు, టైప్ II—4 యూనిట్లు మరియు టైప్ IV ఒక యూనిట్ సిబ్బంది నివాస గృహముల నిర్మాణం.	రు. 2,25,000	రు. 5625
4.	నిడదవోలులో టైప్ 1—8 యూనిట్లు మరియు టైప్ II—ఒకయూనిట్ మరియు 50 మందికి ఒక సెప్టిక్ టాంకు నిర్మాణం.	రు. 1,25,000	రు. 3125

నిర్ణీత టెండరు పత్రములు స్వయంగా పొందగోరు వారు టెండరు ఖరీదుగా సెట్ ఒకటికి లొక్కముగా అయినచో రు. 10 లు 22—9—75 వ తేది సాయంత్రం 3 గంటలవరకు పోస్టు ద్వారా పొందగోరినచో రు. 15 లు 18—9—75 వ తేది వరకు చీఫ్ కేషియర్, దక్షిణ మధ్యరైల్వే, సికిందరాబాదు, డివిజనల్ పే మాస్టర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ; సికిందరాబాదు, షోలాపూర్ లేక హుబ్లీ లేక సీనియర్ కాషియర్ (నిర్మాణం) దక్షిణ మధ్య రైల్వే, రాజమండ్రి లేక దక్షిణ మధ్య రైల్వేలో ఏదైనా స్టేషనులో చెల్లించి, ఆ మొత్తమునకు పొందిన రశీదును టెండరు పత్రములు కొరకై పంపు అభ్యర్థన ఉత్తరమునకు జతపరిచి, ఏలూరులోని డివిజనల్ ఇంజనీరు, డబులింగ్, బెజవాడ ఏలూరు సెల్ వారి కార్యాలయంనకు పంపి, టెండరు పత్రములు పొందవచ్చును. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

ధరావతు సొమ్మును 24—9—1975 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ముందుగా, చెల్లింపవలెను. ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో టెండర్లు 1975, సెప్టెంబరు 24 వ తేది సాయంత్రం 3—30 గంటలకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీరు (డబులింగ్)
విజయవాడ, ఏలూరు సెల్, ఏలూరు

PUB231/75—76

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

No. PSO1/1K/2/75—76

ఈ క్రింద నిర్దేశించిన అంశములకు సీలువేయుటకుగాను, ఉత్పత్తిదారులు నుండియు మరియు అధికారముపొందియున్న ఏజెంట్లనుండియు మాత్రమే సీలువేసిన టెండరు కోరబడుచున్నది. ఈ టెండర్లు సర్వేస్ ఆఫీసు (1), ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20, వారి దగ్గర టెండరు పత్రములు పొందవలెను. అటుపైన పై అధికారిచే, పై ఈ టెండరు దరఖాస్తుదార్ల యెదుట వారికి యెదురుగా తెరువబడు తేదీన సా. 3 గంటలకు తెరువబడును.

వరుస నెం.	వివరములు	నమూనా పరిమాణం యూనిట్	ముగింపు తేదీ.
1.	ఎల్ సి 370 ఇంజనులకు ఆటోమొబైల్ విడిభాగములు		
(ఎ)	బేరింగ్ గిర్ అసెంబ్లీ, అయిల్ సీల్స్, ఆక్సిల్ షాఫ్టులు, ఆటోబుష్‌లు, బివెల్ వీల్, స్పిక్లెడ్ డాగ్ క్లచ్, ఫ్రన్ట్ హబ్ మరియు కనెక్టింగ్ రాడ్ బుషింగ్స్, స్టీరింగ్‌సీట్లు వగైరా.	పరికరాలు టెండరు షెడ్యూలు నందు తెలుపబడును.	30—9—75
(బి)	డెలివరీ వాల్వులు, ఎస్. ఎ. పి. యూనియన్లు, నాజిల్లు, స్టీల్ వెయిట్ అసెంబ్లీ, మరియు హెడ్ క్లీనింగ్ పంపు, ప్రిజ్ టిప్పులు, ప్ల్యూయల్ ఇన్‌లెట్ కనెక్షన్ వగైరా.	—డిటో—	1—10—75

పూర్తి వివరములు మరియు షెడ్యూలు అండ్ స్పెసిఫికేషనులుగల ఖాళీ టెండరు ఫారములు పొందగోరువారు వారిని సర్వేస్ ఆఫీసరు (I) వారికి పై అయిటెము (ఎ) కి స్వయముగా అయినయెడల రు. 10 లకు, మనియార్డరుద్వారా అయిన యెడల రు. 12—50 లకు, లొక్కొక్క అయిటెమునకు చెల్లించిపొందవలెను. (పోస్టల్ ఆర్డర్లు అంగీకరింపబడవు). టెండరర్లు (తెరుగు జనరాగల) ధరావత్తు సొమ్ము క్రింద రు. 1000 లను లోకము లేక, డిమాండ్ డ్రాఫ్ట్ మూలముగా చీఫ్ అకౌంట్సు ఆఫీసరు, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—500020 వారికి చెందునట్లు పంపవలెను. సదరు ఆర్డరు రశీదు/డిమాండ్ డ్రాఫ్ట్ కొటేషన్‌లో కూడా జతపరిచి పంపవలెను. అట్లు చేయనంతట కొటేషనులు అనర్హములుగా భావింపబడును. (చెక్కులు అంగీకరింపబడవు). అయిటెము నెం. (బి) కి పూర్తి వివరములు మరియు షెడ్యూలు అండ్ స్పెసిఫికేషనులు గల ఖాళీ టెండరు ఫారములు పొందగోరువారు, వారిని సర్వేస్ ఆఫీసరు (2), ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్— హైదరాబాద్—500020 వారి నుండి పొందవచ్చును.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.
(ఆటో).

అమ్మకము

స్లీవుస్ అన్ని మందములు, అన్ని సైజులు తగ్గింపు రేట్లతో హోల్‌సేల్‌గా రిటైల్‌గా అమ్మబడును. వసరంగ్ ఇండస్ట్రీస్, వసరంగ్ టాకీసువద్ద, విజయవాడ—2, ఫోన్ 74919

ప్రకటన

నేను యావ్రాలో వాకీలేదు. వాకీ చేయవలసిన అవసరము లేదు. నాకు బుస్సివలసిన వాకీదారు M. O. ద్వారా D. D. ద్వారా కోర్టుద్వారా బుస్సివలయును. నేరవిధంగా యిచ్చిన చెల్లింపు 24.10.70 తేదిని నన్ను బలవంతంగా జీవుల్ హత్యకొనసియు పంపుతామని భయపెట్టి బలుగు రెమ్యూనిస్టులు వేసిన సాలుగు తెల్లకాగితాలపైన ఇంగ్లీషులో సంతకాలు చేయించుకున్నారు. వాటిలో యేమి వ్రాసిన చెల్లదేరు. ఇప్పటినుంచి తెలుగులోనే సంతకాలు చేయుచున్నాను అని తెలుపడమైనది. ఇట్లు,

అకుల విన్నరేశ్వరం.
తేది 6—8—75 గుత్తి.

విజయవాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

1975—76 సంవత్సరమునకు నెత్త బండ్ల నెయింటనెన్సుకు 'ఎ', 'బి', 'సి' మరియు 'డి' గ్రూపుల క్రింద కావలసియున్న పరికరములకు సీలువేసిన టెండర్లు కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్ వారికి 11—9—75 సా. 3 గంటలలోగా అందునట్లు కోరడమైనది. టెండరు షెడ్యూళ్లను రు. 3—00 చొ. చెల్లించి 15—9—75 సా. 3 గంటలలోగా పొందవలెను. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు కాంట్రాక్టు కమిటీ హక్కు కలిగియున్నది.

(సం.) జి. పి. రావు,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

ప్రకటన

వా క్లయింట్, విజయవాడ గాంధీనగరం కాపురస్తులు రూపాజులత్యవాటి తండ్రి వెంకటేశ్వరరావు సంజాయిషీలో దిగువ ప్రకటన చేయడమైనది.

డోర్ నెం. 26—12—26 కలిగినట్టి, విజయవాడ గాంధీనగరం, బొడ్డపాటివారివీధిలో గల రెండస్తుల మేడయందు, ఆమె తండ్రి మరణానంతరం ఆమెకు సంక్రమించిన 1/6 వంతు ఆస్తిని వాక్లయింట్ అనునతి లేకనే ఆమెతోబుట్టువులైన రూపాజుల శివరామకృష్ణ ప్రసాద్ వగైరాలు విక్రయించుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియవచ్చినందున వాక్లయింట్ యొక్క భాగముపై ఆట్టి విక్రయము చెల్లనేరదని తెలియపర్చడమైనది.

కోలా కోటేశ్వరరావు,
అడ్వకేట్,
విజయవాడ, 25—8—75.

కాకినాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

R.C.A 5/ 9044/74 dt.23-8-75

కాకినాడ మునిసిపాల్టీవారి హాస్పిటల్ వద్ద కొత్తగా నిర్మింపబడిన 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 20 నెంబరులు గల దుకాణములు, టెండరు ఆమోదించు తేది నుండి 31—8—1976 వరకు అద్దెకు ఇచ్చుటకు సీలువేయబడిన టెండర్లు 8—9—75వ తేది సాయంత్రము 4 గంటలలోగా స్వీకరించబడును. అట్లు సకాలములో చేరని టెండర్లు ఆ మాడ యోగ్యమైనవిగా పరిగణించబడవు. సదరు టెండర్లు అదే రోజున 4—30 గంటలకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు స్వీకరింపబడవు. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

	డిపాజిట్టు
1. పూడ్చు చెత్తబండి (పైరు) కొంతలు.	రూ. 250
2. వీధి ఎలక్ట్రికల్ దీపములకు వీధిన మరియు స్ట్రీట్‌లలో వగైరా వస్త్రాలు చేయుట.	50
3. వీధి కిరోసిన్ దీపములకు కావలసిన అన్ని సామానులు వస్త్రాలు చేయుట.	50
4. స్టేషనరీ సామానులు వస్త్రాలు చేయుట.	50
5. పబ్లిక్ హెల్త్ సామానులు వస్త్రాలు చేయుట.	50

(సం.) నార్నె హనుమంతరావు,
ఎగ్జిక్యూటివ్ యిన్‌చార్జి

ఇంకొల్లు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

Roc. No. 90/75 dt. 25—8—75

ప్రకాశంజిల్లా, చీరాల తాలూకా, ఇంకొల్లు గ్రామ పంచాయితీకి ఈ క్రింది వస్తువులు వస్త్రాలు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. 10—9—75వ తారీఖున సాయంత్రం వాల్గు గంటలకు సీలు వేసిన టెండర్లు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం గం.4—30నిమిషములకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు స్వీకరింపబడవు. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

	డిపాజిట్టు
1. పూడ్చు చెత్తబండి (పైరు) కొంతలు.	రూ. 250
2. వీధి ఎలక్ట్రికల్ దీపములకు వీధిన మరియు స్ట్రీట్‌లలో వగైరా వస్త్రాలు చేయుట.	50
3. వీధి కిరోసిన్ దీపములకు కావలసిన అన్ని సామానులు వస్త్రాలు చేయుట.	50
4. స్టేషనరీ సామానులు వస్త్రాలు చేయుట.	50
5. పబ్లిక్ హెల్త్ సామానులు వస్త్రాలు చేయుట.	50

(సం.) నార్నె హనుమంతరావు,
ఎగ్జిక్యూటివ్ యిన్‌చార్జి

దక్షిణ కొరియా దరఖాస్తు తిరస్కృతి

విమా సమావేశం నిర్ణయం

విమా ఆగస్టు 27: విందు రాజ్యపరంలో పూర్తి స్థాయి సభ్యత్వం కోసం చేసుకొనియున్న దక్షిణ కొరియా దరఖాస్తును 17 రాజ్యాల బ్యూరోలోని ఏడు మంత్రులు తిరస్కరించారు. శ్రీ పై. సి. చవాన్ కూడా ఈ బ్యూరో సమావేశంలో పాల్గొన్నారు.

ఉత్తరకొరియా, ఉత్తర వియత్నాం, పనామా, సింగపూర్, సిరియా సంస్థ లను ఈ నిర్ణయం పూర్తి సభ్యత్వమివ్వాలని విన్నవించారు. ఇంతవరకు పాలస్తీనా ప్రతినిధులకు పరిశీలకుల హోదా మాత్రమే ఇవ్వబడింది. అల్జీరియా, మొదలగు ఆఫ్రో ఆసియా దేశాలు పాలస్తీనా విషయమై ఇదివరలో ఇచ్చిన నిర్ణయ ప్రకారమే ఇదివరలో ఇచ్చిన విధంగానే ఇప్పుడు పాలస్తీనా విమోచన సంస్థకు పూర్తి సభ్యత్వం ప్రసాదించారు.

సైనిక కూటములకు చెందిన కొన్ని దేశాలు దక్షిణ కొరియాకు సభ్యత్వం లేదా పరిశీలక హోదా కల్పించడం ద్వారా విజయ రాజ్య ఉద్యమాన్ని దెబ్బతీసే ప్రయత్నం దీనితో విఫలమైనట్లయింది అని భావించవలసి వున్నది.

భూసంస్కరణల అమలు

కాంగ్రెస్ ప్రభుత్వాలకు మార్గదర్శక సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: భూసంస్కరణలకు సంబంధించిన అన్ని పనులూ, మిగులు భూముల పంపిణీ పనే జూన్ నెలాఖరులోగా పూర్తిగావాలనీ, ఏ కారణంవల్లనూ ఆ గడువు మీరరాదనీ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ పాలనలోగల రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన మార్గదర్శక సూచనలలో తెలియజేశారు.

మిగుల భూముల వివరాలకు సంబంధించి తకరారులు ఏవైనా వుంటే అర్థి నెమ్మదిగా వాటిని నివారించుకోవాలని ఒక సూచన చేశారు. అంతే దానికిముందు సరియైన వివరాలు దాఖలుచేసేందుకు భూమందులకు అవకాశం ఇవ్వాలన్నారు.

గ్రామీణ బుణభారం నివారణకు ఆంధ్రసహా అయిదు రాష్ట్రాలలో త్వరలోనే శాసనం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారుల బుణభారాన్ని తగ్గించేందుకు మారిటోరియం ప్రకటించడానికి వీలుకల్పించడానికి అవసరమయిన శాసనాలను ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, ఒరిస్సా రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో తీసుకొని రాదలిచాయి.

బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్ గ్రామీణ ప్రాంతాలలోని చేద ప్రజలనిమిత్తం బుణభారం నివారణ రూపంలో అసాధారణమయిన లాభం సిద్ధించింది. వ్యవసాయదారులకు వారు చెల్లించవలసిన బుణాలు మాఫీ చేయబడినాయి.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జూలై 1 న ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని పై నాలుగు రాష్ట్రాలు ఈ చర్యతీసుకొన్నాయి. ఈ రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలలోని కొన్నివర్గాల ప్రజలు చెల్లించవలసిన బుణాలపై ఒకటి రెండేళ్లపాటు మారిటోరియం కూడా ప్రకటించడం జరిగింది. మహారాష్ట్రలో పట్టణప్రాంతాలలో పేదలు చెల్లించవలసిన బుణాలను మాఫీ చేశారు.

బుణాలను పూర్తిగా మాఫీ చేయకుండా వాటి చెల్లింపుపై మారిటోరియం విధించారు. హర్యానా, కర్నాటక, కేరళ, యు. పి., పశ్చిమ బెంగాల్‌లలో శాసనాలు, లేదా ఆర్డినెన్సులు వచ్చాయి. తమిళనాడులో గత ఏడాది తీవ్ర దుర్భిక్షం దృష్ట్యా ఈఏడు జనవరి ఒకటినుంచే బుణాల చెల్లింపుపై మారిటోరియం అమలులో వున్నది. ఇది దాదాపాటు అమలులో వుంటుంది.

గ్రామీణ బుణభారం సమస్యను పరిష్కరించడానికి గత కొద్దివారాలుగా ఇదివరలో ఎన్నడూ లేనంతగా ఏకోన్ముఖమయిన కృషి జరుపుతున్నట్లు పి. టి. ఐ. సర్వేలో తేలింది. వ్యవసాయదారులకు వారు చెల్లించవలసిన బుణాలు మాత్రమే ఈ మారిటోరియంలు వర్తిస్తాయి. ప్రభుత్వంలేదా ప్రభుత్వ సంస్థలు, లేదా సహకార సంస్థలు యిచ్చే బుణాలకు ఇదివర్తించదు. గ్రామాలలోని వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వారు, సన్నకారు రైతులు తమ పరిధిలవరకు పరిమితమయిన వడ్డీ వ్యాపారుల వద్ద చాలా ఎక్కువగా అధరపడి వుంటారు. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనుచున్న కొత్త సర్వేవల్ల వైపర్గాల ప్రజలు లాభం చేకూరుచున్నది.

రైతులకు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్నవారు సాలుకు 24 శాతంనుంచి 120 శాతంవరకు వడ్డీవసూలు చేస్తున్నట్లు పి. టి. ఐ. సర్వే లో తేలింది. రైతులు పొందినవారు మాత్రం తక్కువ వడ్డీలు వసూలు చేస్తున్నారు. గుజరాత్‌లో ఈ రకం బుణాలపై వడ్డీని 14 శాతంనుంచి 17 శాతంవరకు వసూలు చేస్తున్నారు.

వ్యవసాయదారులు వడ్డీ వ్యాపారుల దోపిడి నుంచి దుర్బలవర్గాలవారిని రక్షించడంలో చిన్న రైతుల అభివృద్ధి సంస్థ, వ్యవసాయ కార్మికుల వత్తకాలు మొదలయినవి ఎంతగానో ఉపకరించాయి. చిన్న రైతుల అభివృద్ధి సంస్థవారు ఒకటి రెండు హెక్టార్ల భూమి వున్న రైతులకు ఉదారంగా బుణాలు ఇవ్వడంతోపాటు అన్ని ఉత్పాదక కార్యక్రమాలకు 25 శాతం సబ్సిడీ కూడా మంజూరు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 1971 లెక్కల ప్రకారం 2479808 మంది సన్నకారు రైతులు, 1058134 మంది చిన్నరైతులు, 6828685 మంది వ్యవసాయ కూలీలు, 730496 మంది చేతివృత్తులవారు ఉన్నట్లు ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలియజేశారు. 1938, లో ఆంధ్రప్రాంతంలోను 1956 లో తెలంగాణా ప్రాంతంలోను బుణ బాధా నివారణ చర్యలు గైకొనబడినట్లు కూడా ఆయన పి. టి. ఐ. కి చెప్పారు.

పెరూలో భారత్ బంగ్లా విదేశాంగ మంత్రులసమావేశం

లిమా, ఆగస్టు 27 . భారత విదేశాంగ మంత్రి శ్రీ చవాన్, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ ఆబూసయీద్ చౌధురి ఈ వారం యిక్కడి సమావేశం కాగలరని తెలుస్తున్నది.

నిబంధనేతర విదేశాంగమంత్రుల సమావేశానికి ప్రాజక్యేక నిమిత్తం శ్రీ చవాన్ ఇదివరకే యిక్కడికి వచ్చారు. శ్రీ చౌధురీ కూడా అదే పనిపై వస్తున్నారు.

దాదా ప్రభుత్వం మారినతరువాత ఉభయ దేశాల విదేశాంగమంత్రులూ కలువటం యిదే ప్రథమం దాగలదు. వీరు పరస్పర సమస్యలను పరిష్కరించుకుండం విషయాలను గురించి కుణ్ణంగా చర్చించగలరు.

అలెగ్జాండ్రియా, ఆగస్టు 27: ఈజిప్టు ఇస్రాయెల్ తాత్కాలిక శాంతి పథకాలపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈజిప్టు అధ్యక్షుడు సాదత్‌గారి ప్రతినిధి గానీ శుక్రవారం లేదా శనివారం ఒప్పందం పత్రంపై సంతకాలు చేస్తారని తెలుస్తోంది. ఈజిప్టు అధ్యక్షుడు సాదత్‌గారి ఆదేశాలు వచ్చినట్లు ఆయన ప్రతినిధి గానీ శుక్రవారం లేదా శనివారం ఒప్పందం పత్రంపై సంతకాలు చేస్తారని తెలుస్తోంది.

చేనేత సహకార సంఘాల్లో ప్రభుత్వ వాటాధనానికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 27: కేంద్ర చేనవనివారల సహకార సంఘాలు, ప్రాథమిక చేనవనివారల సహకార సంఘాలలో ప్రభుత్వం వాటా ధనాన్ని సమకూర్చాలని, అప్పుడు అని సమర్థంగా పనిచేయడానికి రిజర్వుబాంకు మండి తగినంత పెట్టుబడి బుణాలను తీసుకోవడానికి కనీసం తగిన ధరావతుసొమ్ము కలిగివుంటాయని చేనేత పరిశ్రమ ప్రతినిధులు నిన్న ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతినిధులలో మూడు కేంద్ర చేత పనివారల సహకార సంఘాల అధ్యక్షులు వున్నారు. ఈ సమావేశానికి అధ్యక్షమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. విఠల్, ఉపకార్యదర్శి శ్రీ ఎస్. వి. గిరి, పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి, ఉపకార్యదర్శి శ్రీ పి. డి. లక్ష్మీనారాయణ, చేనేత డైరెక్టరు శ్రీ సి. శ్రీరాంభూపాల్ హాజరయ్యారు.

ప్రతినిధివర్గంలో ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ యు తు లు టి. రామకృష్ణయ్య (ఆంధ్ర కేంద్ర సంఘం), బి. శ్రీరాములు (హైదరాబాదు కేంద్ర సంఘం) ఎం. శివన్న (రాయలసీమ కేంద్ర సంఘం) ఏ. వీరప్ప (వీవర్స్) తదితరులున్నారు. చేనవనివార్ల సహకార సంఘాలవద్ద పేరుకుపోయిన చేనేత వస్త్రాల నిల్వల విక్రయానికి కేంద్రం ఇచ్చిన రు. 1.20 కోట్ల బుణాన్ని తమిళనాడులో మాదిరిగా కేంద్ర ప్రాథమిక చేనవనివార్ల సహకారసంఘాల ఆర్థిక పునాదిని పటిష్టం చేసుకోవడానికి ఉపయోగించుకో నివ్వాలని ఆంధ్ర కేంద్ర సంఘం విజ్ఞప్తిచేసింది. తమిళనాడులో కేంద్ర ప్రాథమిక చేతపనివారల సహకార సంఘాలలో కోటిరూపాయిలను నీటైలక్షల రూపాయిలను వాటాధనం క్రింద పెట్టుబడి పెట్టారు.

సహకార నూలు మిల్లుల సమాఖ్య, సహకార నూలు మిల్లులు కేంద్ర సంఘాల ద్వారా హెచ్చు ధరలకు నూలును సప్లయ్ చేశాయి. ఆ నూలుతో తయారు చేయబడిన చేనేత వస్త్రాల నిల్వల విక్రయంలో ఈ సంఘాలకు నష్టం వస్తున్నది. ఈ కష్టాన్ని భర్తీ చేయడానికి మంజూరు చేయబడిన రు. 10 లక్షల సబ్సిడీని రు. 20 లక్షలకు పెంచాలని ఈ మొత్తాన్ని కేంద్ర, ప్రాథమిక సంఘాలవద్ద, జూన్ 30వ తేదీన వున్న నిల్వల ఖరీదు దామాషాలో పంచిపెట్టాలని ప్రతినిధివర్గం కోరింది. అంతే తెలంగాణా తరఫున శ్రీ బి. శ్రీరాములు నిల్వల ఖరీదులో నిమిత్తం లేకుండా ఆంధ్ర, తెలంగాణాల మధ్య సబ్సిడీని 3:2 నిష్పత్తిలో పంచాలని కోరారు.

అరుసూత్రాలపథకంక్రింద కాని ప్రధానమైన అంశాల ఆరిక కార్యక్రమం క్రింద కాని చేనేత పరిశ్రమకు ఇంతవరకు ఆర్థిక సహాయాన్ని అందజేయలేదనికూడా ప్రతినిధి వర్గం చెప్పింది,

వరదనివారణ బుణాలపైన, ఇళ్లనిర్మాణానికి ఇవ్వబడిన బుణాలపైన వడ్డీని మాఫీ చేయాలని, చేనేత పనివారల అప్పులపై మారిటోరియం ప్రకటించాలని ప్రతినిధి వర్గం విజ్ఞప్తిచేసింది.

ఆంధ్ర, రాయలసీమ కేంద్రసంఘాల మధ్య ఆస్తుల పంపకం వ్యవహారంకూడా చర్చకు వచ్చింది. రాయలసీమ ప్రాంతంలోని ప్రాథమిక సంఘాల వాటాధనాన్ని వాపసు యివ్వడానికి ఆంధ్ర కేంద్రసంఘం ప్రతి రూ. 10—35, కొమగోలు 10—05. నిధులు అంగీకరించారు, ప్రాథమికసంఘాలు రాయలసీమ కేంద్రసంఘానికి తమ వాటా ధనాన్ని వాపసుచేయాలని దరఖాస్తు పెట్టుకున్నప్పుడు దానిని వాపసుచేస్తారు. రాయలసీమప్రాంతంలోని తమ అమ్మకం యూనిట్లలో కొన్నిటిని రాయలసీమ కేంద్ర సంఘానికి ఇవ్వడానికికూడా అంగీకరించారు. సహకారసంఘాల చట్టంలోని అంశాలక్రింద రిజిస్ట్రారు చర్య తీసుకోవాలని అన్ని డేయస్తులు, అప్పులను సక్రమంగా పంపిణీచేసుకోవడం జరుగుతుందని ప్రతినిధులు తెల్పారు.

కేంద్రం చేతపనివారల సహకార సంఘాలలో వాటాధనం సమకూర్చడానికి రద్దు చేయబడిన రిజిటు పథకం స్థానంలో వెంటనే ప్రత్యామ్నాయ పథకాలు ప్రవేశపెట్టడానికి బుణాలపై వడ్డీ మాఫీకి ముఖ్యమంత్రి హామీఇచ్చారు. ప్రతినిధివర్గం ప్రస్తావించిన ఇతర సమస్యలను సానుభూతితో పరిశీలించగలమని అయన చెప్పారు.

యెరుకల చెర్వులో లోకల్ ఫండు ఎసుపత్రి ప్రారంభోత్సవము

డోను, ఆగస్టు 25: ఈ తాలూకా యిరికలచెర్వులో ఆంధ్రప్రదేశ్ హెల్త్ సర్వీస్‌ఫండు వారి ద్రవ్య సహాయముతో నిర్మించబడిన భవనములో లోకల్‌ఫండు ఆసుపత్రికి పంచాయితీ మాజీ అధ్యక్షుడు శ్రీ బి. పెద్దబస్సు ప్రారంభోత్సవం జరిపారు. సహకార భూమి తనఖా బాంకు అధ్యక్షుడు శ్రీ బి. రాములింగప్ప అధ్యక్షత వహించి గ్రామీణ వైద్యశాలలు చాలా అవసరమని, వీటికి కావలసిన మందులు, పరికరములు ప్రభుత్వం ఎక్కువగా సరఫరా చేయవలెనని అన్నారు. మెడికల్ ఆఫీసరు శ్రీ ఆర్. రవీంద్రనాథ్ తాము దృఢనిశ్చయముతో సక్రమముగా పనిచేయగలమని వాగ్దానము చేశారు.

గ్రామ యువజన సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఫజలూన్ మాజీ ఆర్థికమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యం. లక్ష్మీకాంతరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కోదండరామరెడ్డి డోను పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. హరిసర్వోత్తమరెడ్డి పంపిన సందేశములను చదివారు. పంచాయితీ సభ్యుడు శ్రీ ఈ. రామయ్య వందన సమర్పణ చేశారు.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, ఆగస్టు 27 :—

బంగారం తులం	రూ.	620—00
వెండి 1 కిలోగ్రాం		1280—00
„ 10 గ్రాములు		13—50

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఆగస్టు 27 : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ల ధరలు ఆగస్టు 28న ఇట్లా వుంటాయి: అమ్మకం చేయడానికి ఆంధ్ర కేంద్రసంఘం ప్రతి రూ. 10—35, కొనుగోలు 10—05.

కత్తి నెయ్యి విక్రేతకు శిక్ష

ఆదోని, ఆగస్టు 27: ఆదోని మొదటి తరగతి జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ యం. యస్. శర్మ, కే. నాగరాజు అనువర్తనికి కత్తి నెయ్యిలమ్మినందుకు గా 4 నెల శిక్షను, 400 జరిమానా విధించారు. కత్తి నెయ్యి శాంపిల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. నరసింగరావు పట్టుకొన్నారు. అదిస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ 11 శ్రీ మల్లన గౌడు ప్రాసిక్యూషన్ కేసును నడిపించారు.

(స్వ. వి.)

ఆదోని సినిమా థియేటరుపై దాడి

ఆదోని, ఆగస్టు 27: ఆదోనిలో 22వ ప్రముఖ సినిమా థియేటరు ప్రభాకర్ టాకీస్ పై ఆదోని పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. యల్ కుమవల్ పోలీసుబృందంతో దాడి జరిపారు. ఏ సర్టిఫికేటు గల హిందీ ఫిల్మ్ "ధర్మాత్మ" ప్రదర్శింపబడుతూంది. సినిమా హాలులో 18 ఏండ్లు లోపల నున్న 20 మందిని బయటికి పంపివేశారు. విన్న పిల్లలను ఫిల్మును చూడ లేకేట్లు ఇచ్చినందుకు మేనేజిమెంటుపై కేసును రిజిస్టరు చేశారు.

(స్వ. వి.)

MEDICAL

హోమియోపతి డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు ధరఖాస్తు చేయండి. వివరములకు : Board of Homeopathic Practioners, Punjab, Fazilka (Punjab).

ప్రకటన

గుంటూరు జిల్లా ప్రజలకు గొప్ప అవకాశము. సన్‌మైకా, ప్లేవుడ్ అన్ని రకములు అన్నిమందములు ఫర్నిచరు అన్నిరకములుతగ్గింపు రేట్లలో అమ్మబడును. శ్రీనివాసాఇండస్ట్రీస్, కన్యకాపరమేశ్వరి గుడివద్ద, గుంటూరు—3.

పుస్తకములు

త్వరపడండి ! కొద్ది కాపీలే ఉన్నవి !
బాలాజీ పాస్‌కీ, 10వ తరగతి 1976
ఇంగ్లీషు మరియు తెలుగు సబ్జక్టులలో అనేక ముఖ్యమైన ప్రశ్నలు చేర్చ

భారత్ - అమెరికా సంఘం అక్టోబరులో సమావేశం

లిమా, ఆగస్టు 27: ఉష్ణమండలాలలో కూడిన భారత్—అమెరికా సంయుక్త సంఘం ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం అక్టోబరు 6, 7 తేదీలలో తొలి సమావేశాలను జరుపుకుంటుంది.

భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ ఈ సంఘానికి సహాధ్యక్షులు. త్రిందటేడు డాక్టర్ కిసింజర్ న్యూఢిల్లీని సందర్శించినప్పుడు ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

వ్యాపారం, వాణిజ్యం, విద్య, సంస్కృతి, వైజ్ఞానిక విషయాలలో ఉభయదేశాలమధ్య సహకారాన్ని పెంపొందించడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీ చవాన్ నిబంధనలతో విదేశాంగ మంత్రుల మహాసభ సంవత్సరంలో ప్రస్తుతం ఇక్కడ వున్నారు. ఆయన సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి అక్టోబరులో అమెరికా వెళ్తారు. అప్పుడాయన వాషింగ్టన్ వెళ్తారు. ఆయన ప్రస్తుతకార్యక్రమంలో వాషింగ్టన్ పర్యటన చేర్చబడలేదు. అయితే ఆయన ఆర్థిక సమస్యలను పరిశీలించడానికి మరి సర్వప్రతినిధి సభ ప్రత్యేక సమావేశాలు జరుపుకున్నప్పుడు దానికి హాజరు కావడానికి వారం రోజులపాటు న్యూయార్కులో వుంటారు. తర్వాత సెప్టెంబరు 6న కాని ఆయన న్యూఢిల్లీకి తిరిగి వస్తారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డ్ భారత పర్యటనకు విచ్చేయనికాస్తే మాత్రమే యంగా అది నవంబరుకే అమోదింప బడింది. అయితే ఆయన ఎప్పుడు పర్యటించేది తేదీ యింకా ప్రకటించబడలేదు. శ్రీ చవాన్ సమష్టి సంఘ సమావేశంలో పాల్గొనడానికి వాషింగ్టన్ వెళ్ళినప్పుడు ఫోర్డ్ పర్యటన తేదీలను గురించి ఇవాళా చర్చించ గలరు.

మంత్రి పర్యటన

హైదరాబాదు, ఆగస్టు 27: అటవీశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారీ ఆగస్టు 30 న ఎల్లందుకు బయల్దేరి వెళ్తారు. అక్కడి అటవీ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని సెప్టెంబర్ 1 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వస్తారు.



ఖమ్మంజిల్లా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఈ నెల 19 వ తేదీన ఉత్తర ప్రదేశ్ గవర్నరు డా. ఎం. చెన్నారెడ్డి సమర్పించారు. చిత్రంలో శ్రీయుతులు మాధవరావు, సి. వి. కేశవులు (చేనేతశాఖామంత్రి), డా. చెన్నారెడ్డి, సి. వి. ఆర్. కె. ప్రసాద్ (ఖమ్మం కలెక్టరు) ఆర్. భువననుందరరెడ్డి (జిల్లా పరిషత్ అధ్యక్షులు) వున్నారు.

లఘు పరిశ్రమలకు పారిశ్రామిక అభివృద్ధి బాంకు ఋణసహాయం

బొంబాయి, ఆగస్టు 27: 1975 జూన్‌తో అంతమయిన సంవత్సరంలో భారత పారిశ్రామిక అభివృద్ధి బాంకు లఘు పరిశ్రమలకు ఇచ్చిన పరపతి 260 శాతం పెరిగినదని ఆ బాంకు వార్షిక నివేదిక తెలియజేసింది.

1974—75 లో ఈ బాంకునుంచి 6,007 లఘు పరిశ్రమలకు ఈ బాంకు నుంచి రు. 73.1 కోట్ల ఋణ సహాయం పొందాయి. అంతకుముందు సం.లో 2,510 పరిశ్రమలకు రు. 27.8 కోట్లు మాత్రమే లభించింది.

1974—75 లో ఈ బాంకు పరిశ్రమలకు ఇచ్చిన ఋణసహాయంలో 70 శాతం లఘుపరిశ్రమలకు లభించింది.

పరిశ్రమలకు సమకూర్చే ఋణసహాయం కూడా ఈ సంవత్సరం పెరిగినదని ఈ బాంకు నివేదిక తెలుపుతోంది.

బాంకు సమకూర్చిన మొత్తం పరపతి 1973—74 లో రు 213.7 కోట్లు కాగా 1974—75 లో రు. 358.4 కోట్లకు అనగా 64.4 శాతం పెరిగింది. ప్రతం సంవత్సరం ఋణాలు మంజూరు చేయబడిన దరఖాస్తుల సంఖ్య 3,550 కాగా ఈ సంవత్సరం ఈ సంఖ్య 7,593 కి పెరిగింది.

రాజ్యాంగం 39 వ సవరణపై సుప్రీం కోర్టులో విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27: రాజ్యాంగం 39 వ సవరణ చట్టం న్యాయపాలన పద్ధతికే ఉద్వాసన చెప్పిందని శ్రీ రాజనారాయణ తరపు న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ సర్వ సుప్రీంకోర్టులో వాదిస్తూ వుంటే, న్యాయ పరిశీలన అంటే ప్రజాభీష్టానికి అడ్డు పడటం కాబోదా అని న్యాయమూర్తులు పదే పదే ప్రశ్నలు వేశారు.

ప్రధాని ఇందిరాగాంధి ఎన్నిక అప్పీలు కేసు రెండవ రోజు విచారణలో శ్రీ శాంతి భూషణ తన వాదాన్ని కొనసాగిస్తూ ప్రధాన మంత్రి ఎన్నికకు సంబంధించి ఏ కేసునూ సుప్రీంకోర్టు పరిశీలించరాదనటం వల్ల ఆ సవరణ ప్రజాస్వామ్యాన్నే నాశనం చేస్తుందన్నారు. న్యాయపరిశీలన అన్నది ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటిదన్నారు. అప్పుడు న్యాయమూర్తి శ్రీ మాధ్యూ 'న్యాయమూర్తులు ఎన్నికైనవారు కాదు, వారు ప్రజలకు బాధ్యులుకారు, అటువంటప్పుడు న్యాయపరిశీలన అనేది ప్రజాస్వామ్యానికి విరుద్ధం కాదా, ఆ రీత్యా న్యాయ పరిశీలన అన్నది ప్రజాభీష్టానికి అడ్డుపడటం కాబోదా? అది అత్యంత అప్రజాస్వామ్యమైన పని కాదా?' అని ప్రశ్నించారు.

శ్రీ శాంతిభూషణ న్యాయపరిశీలన ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రభుత్వము, శాసనసభలు అధికసంఖ్యాక రాజకీయ పక్షం అదుపాజ్ఞలలో పని చేసేటప్పుడు అడ్డు అపులతో అక్రమాలు జరగకుండా చేయటం ప్రమాదమన్నారు.

అప్పుడు ప్రధాన న్యాయమూర్తి న్యాయ నిర్వాహకుడు పరిష్కర్త (అంపైర్)గా, మాత్రమే వ్యవహరించగలడన్నారు.

న్యా. ఖన్నా: రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా వెల్లడి అయిన ప్రజాభీష్టం శాసనసభ ద్వారా వెల్లడి అయే ప్రజాభీష్టం కంటే ప్రధానమైనది. అందుచేత పార్లమెంటు చేసే చట్టాల కంటే రాజ్యాంగం ప్రధానమైనది. న్యాయమూర్తులు రాజ్యాంగ సభ ద్వారా వెల్లడి అయిన ప్రజాభీష్టం ఆచరింపబడేటట్లు చూస్తారు.

న్యా. మాధ్యూ: 200 ఏండ్ల నాడు రచించబడిన రాజ్యాంగంలో వెల్లడి అయిన ప్రజాభీష్టాన్నా, వర్తమాన కాలపు ప్రజాభీష్టాన్నా, దేనిని గణించటం ప్రజాస్వామ్యం?

శ్రీ శాంతిభూషణ: రాజ్యాంగ పరిమితులకు లోబడిన అధికారాన్ని చెలాయిస్తారనే వుద్దేశంతో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. అట వంటప్పుడు లేని అధికారాన్ని చెలాయించటం సక్రమమైన చెలాయింపు కాబోదు.

న్యా. మాధ్యూ: నేను సూచించేది న్యాయ పరిశీలన అనేది కొంతవరకూ ప్రజాస్వామ్య విహితం కాదని మాత్రమే. అందుకనే చాలా మంది సుప్రీంకోర్టు ప్రజాస్వామ్య వ్యవస్థ కాదని అంటున్నారు.

శ్రీ శాంతిభూషణ తమ వాదాన్ని కొనసాగిస్తూ ఇట్లా అన్నారు: ప్రజల సభ్యులను ఎన్నుకొన్నది వారు ప్రజాస్వామ్యానికి కట్టుబడి వుంటారనే తలంపులోనే. ఆ సభ్యులు మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రజాస్వామ్యాన్ని రాజరికంగా మార్చటానికి నిశ్చయించారని మాట వరసకు అనుకొందాము. అది ప్రజాభీష్టాన్ని పాటించినట్లు కాదు. శాసనసభ తన అధికారాన్ని అతిక్రమించినప్పుడు న్యాయ నిర్ణేతలు కలుగజేసుకోవాలి. ప్రజల ఆదేశం పరిమితులకు లోబడినట్టిదని ఎందాలి. ప్రజలు తాము ఎన్నుకొన్న ప్రతినిధులను 'విశ్వసిస్తే' సుప్రీంకోర్టు అనేది వుండటం, ఒక రాజ్యాంగ సవరణను చేసే అధికారం పార్లమెంటుకు వున్నదా లేదా అని నిర్ణయించే అధికారం దానికివ్వటం అవసరం అయేవి కావు.

సంపన్న దేశాలు సాగించే దోపిడీ అంతం కావాలి: పెరూ అధ్యక్షుని విజ్ఞప్తి

లిమా, ఆగస్టు 27: సంపన్నదేశాల దోపిడీని అంత మొందించడంలోను ధనిక—పేదదేశాలమధ్య పెరుగుతున్న వ్యత్యాసాన్ని బాగా తగ్గించివేయడంలోను తృతీయ ప్రపంచ దేశాలు ఒకేవిధమయిన వైఖరి ప్రదర్శించాలని పెరూ అధ్యక్షులు జనరల్ వెలాస్కో ఆల్వరాడో 78 విబంధరాజ్యాల విదేశమంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు:

ఈ సమావేశం మొన్న ప్రారంభమయింది. వివిధ దేశాల పతాకాలు ఒకపరుసలో రెపరెపలాడాయి. శుక్రవారంతో ఈ సమావేశం ముగుస్తుంది. లిమా ప్రకటన నొకదానిని మంత్రులు ఆమోదిస్తారు. నేటి ప్రపంచం ఎదుర్కొనే తీవ్రమయిన రాజకీయ, ఆర్థిక సమస్యలపట్ల నిబంధదేశాల వైఖరిని ఆ ప్రకటన విశదపరుస్తుంది.

మానవాళి ఎదుర్కొనే సమస్యలపట్ల వ్యవహరించడంలో 'క్రొత్త వ్యూహం' రచన గురించి చర్చించవలసిందిగా శ్రీ ఆల్వరాడో కోరారు. ఇంకా ఇలా అన్నారు.

''రెండు దశాబ్దాలక్రితమే ఈ విబంధ రాజ్యవర్గ ఉద్యమాన్ని ప్రారంభించినవారికి మనం అభినందనలు తెలుపవలసి వున్నది. ప్రపంచం ఇప్పటికి ఎంతోదూరం పయనించింది, ఈ విబంధవరం సంఖ్యబలం బాగా పెరిగింది. ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఆవశ్యకతను అందరూ గుర్తించే వున్నారు. ఇప్పుడు మనది చాలా విస్తృతమయిన ఉద్యమం. సామ్రాజ్యవాది ఆధిపత్యాన్ని మనం వ్యతిరేకిస్తున్నాము. మనలో అవగాహన పెంపొందాలి. భావైక్యత కనుపించాలి. ప్రపంచ సమస్యలను సమిష్టిగా పరిష్కారం చేయలేకపోతే చరిత్రకే ముగింపు ఆసన్నమయినట్లు భావించవలసివుంటుంది.''

''తృతీయ ప్రపంచం ఎన్నో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నది. ఆయుధాల పోటీతో చిక్కుకుని ఎంతోధనం వృధా ఖర్చవుతున్నది. ఆహారం, జనాభా నియంత్రణ సమస్యల పరిష్కారానికి తగిన పద్ధతులు సాధనాలు రూపొందించాలి''.

ఈ సమావేశంలో రెండు కమిటీలు ఏర్పడి ఆమోదయోగ్యమయిన ముసాయిదా సూత్రాలు, ఒకటి రాజకీయ వ్యవహారాల సంఘం, మరొకటి ఆర్థిక వ్యవహారాల సంఘం.

ఒక ముఖ్యమయిన రాజకీయ అంశం మధ్య ప్రాచ్యానికి సంబంధించినది. ఇజ్రాయల్‌ను సమితినుంచి వెళ్లగొట్టే ప్రతిపాదనకు కంపాలాలో జరిగిన ఆఫ్రికారాజ్యాల సమావేశంలో పూర్తిమద్దతు లభించలేదు. పైగా జెడ్డాలో జరిగిన ఇస్లామిక్ రాజ్యాల మంత్రుల సభలోకూడా ఇదే పరిస్థితి ఏర్పడింది

అరబ్ రాజ్యాలు విడిగా తమపథకం రూపొందించు కుంటున్నాయి. ఈజిప్టు మాత్రం కాస్త నిదానంగా వ్యవహరించమని సలహాఇస్తున్నది.

భారత్ ఈ విషయమై స్థూలంగా సభ్యుల అభిప్రాయాన్ని జలపరుస్తుంది. అంటే నిర్మాణాత్మకమయిన వైఖరి ప్రదర్శిస్తుంది. 'సమైక్యతానిధి' అవసరానికి 'ఆదుకునేనిధి' ఏర్పాటుగురించి సభ్యులలో అసక్తి ఎక్కువగా కానవస్తున్నది. భారత్ ఈ ఆర్థిక సమస్యపై ఆమోదయోగ్యమయిన దృక్పథాన్ని రూపొందించడంలో కీలకమయిన పాత్ర వహించగలదని భావించబడుతున్నది.

విబంధరాజ్య ''వార్తా వ్యవస్థ'' ఏర్పాటు చేయాలని భారత్ ఒక ప్రతిపాదన చేస్తున్నది. దీనికి ఇక్కడ బాగా మద్దతు లభించింది. పెరూ అధ్యక్షుడే సమర్థించారు.

శ్రీ ఆల్వరాడో తమప్రసంగంలో సమైక్యతా నిధిఏర్పాటునుసమర్థించారు. ప్రాథమిక సరకుల ధరలు న్యాయమయినవిగా నిర్ణయించబడాలని టెక్నాలజీల బదలాయింపు జరగాలని సూచించారు. కొంది దేశాలు అధికారం చెలాయిస్తున్నవని, మరి కొన్నిదేశాలు సమష్టిగా ప్రపంచంలోని సహజసంపదలను అదుపుచేస్తున్నవని అన్నారు. తృతీయ ప్రపంచదేశాలు తమ స్వేచ్ఛను, అధికారాన్ని నిలుపుకోవలసిన సమయం వచ్చిందని అన్నారు.

స్వేచ్ఛావిపణిలో చక్కెర ధర తగ్గుముఖం

న్యూఢిల్లీ, ఆగస్టు 27: స్వేచ్ఛావిపణికి మరో 10 వేల టన్నుల పంచదారను సరఫరాచేసినందువల, పంచదార పరిశ్రమను ప్రభుత్వం పెట్టుకోకపోవటం వల్ల స్వేచ్ఛావిపణిలో పంచదార తగ్గుముఖం పట్టినదని భారత పంచదారమిల్లుల సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే ఈ పంచదారపై ఎక్సయిజు సుంకాన్ని తగ్గిస్తేనే తప్ప శాశ్వతంగా ఈ రకం పంచదార ధరను తగ్గించడం సాధ్యపడుతుందని, ఈ ప్రతినిధి చెప్పారు. కిలోకి ఈ సుంకం రు. 1.37 గా వున్నదని తెలిపారు.

మే 1 నుంచి జులైనెల మధ్యలోపల క్వింటాల్‌కు 100 రూపాయలవరకూ ధర తగినదని, జులైమధ్యనించి పెరిగినది కూడా పూర్వం తగ్గినదానిని మించలేదని ఆయన వివరించారు.

స్వేచ్ఛా విపణిలో పంచదార ధరల గురించి ఈమధ్య వ్యక్తం అయిన ఆందోళనలో అర్థంలేదని ఆయన అన్నారు. రెండుధరల విధానం క్రింద ప్రభుత్వం స్వేచ్ఛా విపణిలో విక్రయించుకోడానికి అనుమతించిన ధరకన్నా కూడా ప్రస్తుతం క్వింటాల్‌కు 43 రూపాయలు తక్కువకి పంచదార కర్మాగారాలు విక్రయిస్తున్నాయని ఆయన తెలియజేశారు.

రెండుధరల విధానం క్రింద పంచదార పరిశ్రమవారు ఉత్పత్తిచేసే పంచదారలో 65 శాతం లెవీగా వెళ్ళించవలసి వుంటుందని, దీనికి ప్రభుత్వం క్వింటాల్‌కు రు 155 చొప్పున ఇస్తుందని, ఇది ఉత్పత్తి వ్యయం కన్న కూడా తక్కువని ఆయన వివరించారు లెవీ పంచదారలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకోవాలంటే, కనీసం అనుమతించే 12 శాతం లాభాన్ని సంపాదించాలంటే స్వేచ్ఛావిపణిలో పంచదార విల్లరధర ఫిక్షరీవద్ద క్వింటాల్‌కు 365 రూపాయలుగానీ, లేదా విల్లర ధర క్వింటాల్‌కు రు. 522 గా గానీ వుండాలని, అయితే ప్రస్తుతం ఫాక్టరీ వద్ద ధర క్వింటాల్‌కు 320 రూపాయలుగామాత్రమే వున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతపు సీజన్‌లో పంచదార ఉత్పత్తి రికార్డు సృష్టించినదని, ఆ తరుణంలో 48.5 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి జరిగిందని తెలియజేశారు.

పోయిన పంట తరుణంలో జరిగినఉత్పత్తి కన్నా ఇది 23 శాతం ఎక్కువ. పోయిన తరుణంలో 38.5 లక్షల టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది.

రాయవరంలో హాస్పిటల్: అమెరికాలో వుంటున్న డాక్టర్ చేరు. లక్ష విరాళం

కడప, ఆగస్టు 27: ఏదేశంలోవున్నా, ఎంత సుఖసంపదల్లో ఒలలాడుతున్నా స్వదేశాన్ని స్వగ్రామాన్నీ, స్వంతవారినీ అందరూ మరచిపోలేరు. అలాంటి అతి కొద్దిమంది అసాధారణ, దేశభక్తులలో డా. వై. నరసింహారెడ్డి ఒకరు. ఆయన ప్రస్తుతం అమెరికాలో పనిచేస్తున్నారు.

అమెరికాలో వున్న డా. రెడ్డి కడపజిల్లా రాయచోటి తాలూకా రాయవరంగ్రామంలో ఒక వైద్యశాలను స్థాపించటానికి రు. లక్ష విరాళం యివాలని నిర్ణయించారు. ఇందులో సగభాగాన్ని రాయచోటిలోని స్టేట్‌బాంక్‌లో డిపాజిట్ కూడ చేశారు. డా. రెడ్డి స్వగ్రామము రాయవరం.

రాయవరంలో గత ఆదివారం నాడు ఒక నూతన పాటశాల ప్రారంభోత్సవం జరిగింది. ఆసందర్భంగా శాసన సభ్యుడు శ్రీ పాబీబుల్లా, డా. రెడ్డి భూరి విరాళాన్ని గురించి ప్రకటించారు. త్వరలో హాస్పిటల్ స్థాపనకు ప్రభుత్వపు పంజూరు ను అర్థించగల మని ఆయన అన్నారు.

నూతన పాటశాలకు కడప జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణ రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. హైస్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. వి. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ, ఈ పాటశాలను ప్రభుత్వ విరాళాలు లేకుండానే నడపటానికి తమ గ్రామ ప్రజలు నిర్ణయించారని వెల్లడించారు. హాస్పిటల్‌కు రు. లక్ష విరాళం ప్రకటించిన డా. వై. నరసింహారెడ్డి పాటశాలకు పదివేల నూట పదహార్లు విరాళం యిచ్చారు.

(స్వ. వి.)

స్టూడియో లేకుండా రాజమండ్రిలో చిత్ర నిర్మాణం

రాజమండ్రి, ఆగస్టు 27: స్టూడియోతో నిమిత్తం లేకుండా ఒక పూర్తి కథాచిత్రాన్ని ఇక్కడ నిర్మించనున్నట్టు ఫిలిం నిర్మాత శ్రీ పి. వెంగళరెడ్డి తెలియజేశారు.

చిత్రం పేరు 'జరుగుతున్న కథ' వెంగ మూంబ మూవీస్ పతాకం క్రింద నిర్మించే ఈ చిత్రం షూటింగు పూర్తిగా రాజమండ్రి పరిసర ప్రాంతాలలో జరుగుతుంది.

చిత్రంలో నటించే వారంతా రాజమండ్రి వాస్తవ్యులని, మొత్తం ఖర్చు మూడు లక్షలకు మించకుండా నెల్లాళ్లలో చిత్రం పూర్తి చెయ్య సంకల్పించినట్టు 'ముహూర్తం షాట్' సందర్భంగా ఆయన పత్రికా విలేకరులకు వెల్లడించారు.

లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్.ఐ.

కడప, ఆగస్టు 27: ఒక లారీ డ్రైవరు నుంచి లంచం తీసుకుంటూ ఎస్.ఐ. ఒకరు పట్టుబడ్డారు. ఆయన పేరు ఎం. ఎ. రహీం. ఆయన ఎర్రగుంట్ల పోలీసు స్టేషన్ పరిధిలో పనిచేస్తున్నారు. ఆయన ఒక లారీ డ్రైవరు నుంచి రు. 100 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఆయన ఇంటిలో సోదా చేయగా రు. 1,000 నగదు దొరికింది. ఆయన ఇంటిలో సోదా చేయగా రు. 1,000 నగదు దొరికింది. ఆయన ఇంటిలో సోదా చేయగా రు. 1,000 నగదు దొరికింది.

'రాష్ట్రప్రభుత్వాల సిబ్బందికి కూడా కరువుభత్యం పెంచాలి'

హైదరాబాదు, ఆగస్టు 26: కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు కరువుభత్యం పెంచడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాల మధ్య తారతమ్యం బాగా ఎక్కువయిందని ఆంధ్రప్రదేశ్ యస్. జి. ఒ.ల సంఘాధ్యక్షుడు శ్రీ బి. బి. రామకృష్ణారావు నేడిక్కడ వ్యాఖ్యానించారు.

రాష్ట్రప్రభుత్వం తన ఉద్యోగులకు ఇంకా మూడు వాయిదాల కరువుభత్యం బకాయి వుండగానే కేంద్రం మరొక ఐదు వాయిదాలు తనవారికి పెంచడం జరిగినదనీ, రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల క్షేమాన్ని కేంద్రం వలె గుర్తించి, తనవారికి కూడా ఈ భత్యాన్ని వెంటనే పెంచాలని ఆయన కోరారు.

అమెరికా రాయబారి విందుకు ప్రధాని హాజరు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆదివారంనాడు అమెరికా రాయబారి శ్రీ సాంప్సన్ ఇచ్చిన ఒక విందులో పాల్గొన్నారు. ఈ విందు అమెరికా ప్రతినిధుల సభ మైనారిటీ నాయకుని గౌరవార్థం ఏర్పాటు చేయబడింది.

ఒరిస్సా వరద బాధిత ప్రాంతాల్లో ప్రధాని పర్యటన

భువనేశ్వర్, ఆగస్టు 27: ఒరిస్సా వరద బాధిత ప్రదేశాల్లో పర్యటించడానికి ప్రధాని శ్రీమతి గాంధి సమ్మతించారు. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపథి అభ్యర్థనపై శ్రీమతి గాంధి ఈ నిర్ణయం తీసుకున్నారు.

వరద సందర్భంగా ఒరిస్సాలో ప్రమాదకరమైన పరిస్థితులను శ్రీమతి శతపథి ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాకు వివరించారు.

శ్రీమతి గాంధి పర్యటన కార్యక్రమం ఇంకా నిర్ణయింపబడలేదని ఒక అధికార ప్రతినిధి తెలియజేశారు.

గంగానది వరదల్లో కార్యకర్తల కడగండ్లు

మొరాదాబాద్ ఆగస్టు 26: హసన్‌పూర్ తహసీల్‌లో గంగానది వరదల మధ్య చిక్కుకున్న ఒక గ్రామంప్రజలకు సహాయంగా వెళ్లిన ఒక కార్యకర్తల బృందాన్ని పోలీసులు రక్షించారు.

ఆదివారం నాడు యీ కార్యకర్తలబృందం ఒక మోటార్‌బోటులో ఆ గ్రామాలదిశగా పోతూ వుండగా ప్రవాహం మధ్యకు చేరుకునే సరికి బోటు యంత్రాలుచెడిపోయాయి. బలమైన అలల తాకిడికి బోటు వూగిపోతున్నది.

ఈ పరిస్థితిలో వారు మొరాదాబాద్ రావటానికి ప్రయత్నం చేశారు. ఈజలార్ణవంలో వారు నాలుగు గంటలసేపు నతమతం కాగా చివరకు పడవ ఆప్‌లో అనే ప్రదేశానికి చేరుకున్నది. వారక్కడ దిగి దగ్గరలో వున్న ఒక దీనికి వెళ్లారు.

ఇతరుల దృష్టిని ఆకర్షించటం కోసం రాత్రంతా వారు చితుకులు తగుల బెట్టారు. ఆఖరుకు నిన్న పోలీసులు వచ్చి వారిని కాపాడారు.

కనీస వేతనాల సలహా మండలి పునర్నిర్మాణం

హైదరాబాదు, ఆగస్టు 27: రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిని ప్రభుత్వం పునర్నిర్మాణం చేసింది. స్థానిక ఆంగ్ల దినపత్రిక సంపాదకుడు శ్రీ కె. కేశవరావు ఈ మండలికి మళ్లీ అధ్యక్షుడుగా నియమింపబడ్డారు.

రెండు సంవత్సరాల పాటు వుండే ఈ మండలిలో ఈ క్రింది వారు సభ్యులుగా నియమింప బడ్డారు:— శ్రీయుతులు భరత్ చంద్, ఖిన్నా, (స్వతంత్ర సభ్యుడు) టి. ఎల్. కపాడియాం, బి. సుందర్‌రావు, యస్. జయకృష్ణ, రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల సమాఖ్య ప్రతినిధి మణిలాల్ ఉపాధ్యాయ యం. ఎ. నాయుడు (యునైటెడ్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు) అమర్‌నాథ్ బర్మన్, జోస్యభట్ల సత్యనారాయణ, కె. యం. ఖాన్, కె. యల్. నరేంద్ర, యం. శాంతమతి, అక్బర్ హుస్సేన్ (ఉద్యోగుల ప్రతినిధులు)

సుఖ దాంపత్య జీవితం పొందండి

భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt. Regd)

పెక్స్ స్పెషలిస్ట్‌లో సంప్రదించండి.

ఉత్సాహమును, శీఘ్రమనుకలను, సుఖవ్యాధులు, నపుంసకత్వము, హస్త్రప్రయోగమువలన నరమాల బలహీనత కోల్పోయిన యౌవన జీవితము పొందండి.

సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30 గం. వరకు

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట, గాంధినగర్, విజయవాడ—3. ఫోన్: 74658

CHOLERA DROPS

శిశువుల ఉదర వికారములను ఉల్లాసము, ప్రశాంతము ప్రసాదించే సుప్రసిద్ధి పొందిన గ్రైప్ వాటర్ "INFANTONE" (Regd.) ఇన్ ఫెన్ టోన్ తయారుచేసేవారి ప్రజారోగ్య రంగములో మరియొక కానుక

కలరా డ్రాప్స్

వర్షకాలములో ఆహార పానీయములు, అజీర్ణమువలన, కలరా, విరేచనములు, కడుపు త్రిప్పు, నొప్పి వగైరా కొరకు రామబాణము.

మా దగ్గరలోనున్న మందులషాపులో నేడే కలరా డ్రాప్స్ మా ప్యాకింగ్ చూసి కొని యింటిలో వుంచండి.

నిర్మాత: హైద్రాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్ లి॥

ఆజమాబాద్, హైదరాబాద్—500020.

Godrej

గోద్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి

పశు ఆహార విభాగమునకు

ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్నాటక రాష్ట్రములందు డిస్ట్రిబ్యూటర్లు

కావలెను

పశు ఆహార ఉత్పత్తులందు లేక యిట్టి యితర వ్యవసాయ ఉత్పత్తులందు వర్తకము చేయుటలో అనుభవము గల వ్యక్తులనుండి విచారణలు కోరబడుచున్నవి. కవరు మీద 'డిస్ట్రిబ్యూటర్‌షిప్' అని వ్రాసి మాకు పంపగోరడమైనది.

ది బ్రాంచి మేనేజరు,
అనిమల్ ఫీడ్స్ — సౌత్,
గోద్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్,
97, మువ్రబేస్ రోడ్, మద్రాస్—600018.

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు

రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశని మీ ప్రత్తి, మిరప, కూరగాయలు మరియు వేడుకనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు—దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి: రాల్లీస్ ఇండియా లిమిటెడ్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్, 320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001

మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం.

రేపే విడుదలవుతున్నవి

ఈ దిగువ కేంద్రములలో...

1. విజయవాడ .... అలంకార్ థియేటర్ (ఎయిర్ కూల్డ్)
   విజయవాడ .... వెంకటేశ్వర ఏ.సి.
2. గుంటూరు .... లిబర్టీ థియేటర్
   గుంటూరు .... హరిహర మహల్
3. విశాఖపట్నం .... రాజేశ్వరి కళామందిర్
   విశాఖపట్నం .... గీత్ ఏ.సి.
4. రాజమండ్రి .... శ్యామలా టాకీస్
   రాజమండ్రి .... ఊర్వశి ఏ.సి.
5. కాకినాడ .... వెంకటేశ్వర టాకీస్
   కాకినాడ .... దేవి - 70 ఎంఎం-ఏ.సి.
6. నెల్లూరు .... రాధీ థియేటర్
7. తెనాలి .... స్వరాజ్య టాకీస్
8. ఏలూరు .... అంబిక డీలక్స్ (ఎయిర్ కూల్డ్)
9. విజయనగరం .... మినర్వా టాకీస్
10. మచిలీపట్టణం .... థియేటర్ రాధిక
11. భీమవరం .... వెంకట్రామ టాకీస్
12. గుడివాడ .... వెంకటేశ్వర థియేటర్స్
13. శ్రీకాకుళం .... శ్రీనివాస మహల్
14. అనకాపల్లి .... శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్
15. అమలాపురం .... వెంకటేశ్వర డీలక్స్ థియేటర్
16. తణుకు .... పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
17. తాడేపల్లిగూడెం .... రామతులసి
18. ఒంగోలు .... బాలకృష్ణ సూపర్ డీలక్స్
19. తుని .... శ్రీనివాస థియేటర్
20. హైదరాబాద్ .... సుదర్శన్ 35 ఎంఎం
    హైదరాబాద్ .... అప్సర
21. సికిందరాబాద్ .... చిత్రాంజలి టాకీస్
22. బాలనగర్ .... శోభనా థియేటర్
23. వరంగల్ .... అలంకార్ థియేటర్
    వరంగల్ .... దుర్గాకళామందిర్
24. ఖమ్మంమెట్టు .... వెంకటలక్ష్మి టాకీస్
    ఖమ్మంమెట్టు .... వినోద్ డీలక్స్ థియేటర్
25. తిరుపతి .... రామ్‌రాజ్ టాకీస్
26. చిత్తూరు .... ప్రతాప్ టాకీస్
27. మదనపల్లి .... శేష్ మహల్
    మదనపల్లి .... జ్యోతి సినిమా
28. కడప .... అప్సర థియేటర్
    కడప .... వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
29. కర్నూలు .... శ్రీ సాయిబాబా టాకీస్
    కర్నూలు .... రవి పిక్చర్ ప్యాలెస్
30. అనంతపూర్ .... నీలమ్ థియేటర్
    అనంతపూర్ .... శ్రీవెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
31. బళ్ళారి .... రాయల్ పిక్చర్ ప్యాలెస్
    బళ్ళారి .... సంగం థియేటర్
32. గుంతకల్ .... వెంకటేశ్వరా టాకీస్
33. మద్రాసు .... రాజకుమారి

ఉ. గం. 10-01 ని లకు ప్రారంభం

నవచిత్ర వారి

రక్తసంబంధాలు

ఈస్మన్‌కలర్

దర్శకత్వం: యం. మల్లికార్జునరావు

VEEKAY

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. శ్రావణ బహుళ షష్ఠి 1975 ఆగస్టు 28 గురువారం బహుళ షష్ఠి వ.3.02, భరణిరా.10.21 వర్జ్యం ఉ. 6—31 ల 8—17 కు 1975 ఆగస్టు 29 శుక్రవారం బహుళ సప్తమి సా. 4.24,కృత్తిక రా. 12.08, వర్జ్యం వ. 11—14 ల 12—57 కు.

ఆంధ్రపత్రిక

ఒరులే యవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రాక్షస సం. శ్రావణ బహుళ షష్ఠి గురువారం

ఈ జిప్సు-ఇస్రాయెల్ ఒప్పందం

ఈజిప్టు, ఇస్రాయెల్‌ల మధ్య ఒప్పందం కుదిరిందన్న వార్త ప్రపంచం అంతటా సంతోషాన్ని కలిగించి తీరుతుంది. నియత్నామ్ యుద్ధం తీవ్రత తగ్గిన తరువాత పశ్చిమఆసియా పరిస్థితే ఎక్కువ ఆందోళన కలిగించేదిగా ఉంటూ వచ్చింది. ఒకప్పుడు ఈ జిప్సు సుమారు పదికోట్ల జనాభాకల అరబ్బుదేశాలకి నాయకత్వం వహించేది. పెట్రోలు సంపద లేక పోయినప్పటికీ రాజకీయాలలో వలకుబడి ఫలితంగా ఈ జిప్సుకి ఇతర అరబ్బుదేశాల సహాయం చాలా లభిస్తోంది. అబ్దుల్ గెమాల్ నాసర్ జీవించి ఉన్నంతకాలం అరబ్బు దేశాలలో చాలాకాలం ఈజిప్టుదే సవాలు లేని ప్రథమస్థానంగా ఉండేది. ఇప్పుడు ఈజిప్టుకి అంత వలకుబడి ఉందనటానికి వీలు లేదు కాని శ్రీ సాదత్ తమ పదవికీ, తమ దేశం వలకుబడికీ అధికంగా ప్రమాదంలేకుండా నెగ్గుకుంటూనే వస్తున్నారు. ఒక్క లెబనాన్‌లో తప్ప తక్కిన అరబ్బుదేశా లన్నింటి లోనూ నియంతలే పాలిస్తున్నారంటే సత్యదూరం కాదు. ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్య సంప్రదాయాలు గల మరొక దేశం ఇస్రాయెల్ ఒకటే అనవచ్చు. కొందరు యూదులని ఇక్కడికి తీసుకువచ్చి స్థిరపరచటమేకాక వారి కోసం వేరే దేశాన్ని ఒకదాని సృష్టించటం అరబ్బులలో తీవ్రమయిన అసంతృప్తి చెలరేగేటట్లు చెయ్యటంలో ఆశ్చర్యంలేదు కాని పాకిస్తాన్, తూర్పుజర్మనీ, బంగ్లాదేశ్‌ల ఉనికిని స్వీకరించినట్లే ఇస్రాయెల్ ఉనికిని ఎందుకు స్వీకరించకూడదన్న ప్రశ్నకి సమాధానం చెప్పటం తేలికకాదు. పెట్రోలు కొరత ఎక్కువ అయిన తరువాత అరబ్బుదేశాల పాలకులు ఎందరిలోనో కొత్త ధైర్యం, ఉత్సాహం జన్మించి ఉండవచ్చు; ఇస్రాయెల్‌ని రద్దుచెయ్యాలన్న నినాదం పశ్చిమ ఆసియానుంచి ఒకప్పుడు వినిపించినంతగా వినిపించటం లేదు. రాజిప్టు అధ్యక్షుడు శ్రీ సాదత్ తమ స్వాంతంలో శాంతి పెంపొందటంవలన చెడు జరగదని గ్రహించినట్లు తోస్తుంది. అమెరికా విదేశాంగమంత్రి శ్రీ కిసింజర్ ఇస్రాయెల్ నాయకులతో సంప్రదించి ఒక ఒప్పందం తయారు చేశారు. ముప్పయి లక్షల కూడా జనాభాలేని ఈ దేశం కొన్నికోట్ల జనాభాకల అరబ్బుదేశాలతో ఎల్లకాలం యుద్ధంచేసి నెగ్గలేదని ఇస్రాయెల్ వారుగూడా తెలుసుకుని ఉంటారు. ఏది ఏమయినప్పటికీ శ్రీ కిసింజర్ కృషి ఫలితంగా ఇస్రాయెల్ ఇంతకి ముందు ఆక్రమించుకున్న కొంత భూభాగాన్ని వదులుకుంటుందిట. సూయజ్‌కాలువ తూర్పుభాగంలోనే కొంత భూభాగాన్ని ఇస్రాయెల్ ఖాళీ చేస్తుందిట; ఇందులో కొంతతిరిగి తటస్థంగా ఉంటుందిట. చమురు సంపదవలన వచ్చే ఆదాయంతో అరబ్బులు తమ దేశాలని ఎంతయినా అభివృద్ధి చేసుకోవచ్చు. వారి నాయకులకి ఇస్రాయెల్ ద్వేషం ఒక ముఖ్యమయిన విధానంగా ఉండవసరంలేదు. పశ్చిమ ఆసియాలో అరబ్బులు — యూదులమధ్య వైరాలు ఉపశమిస్తాయని ఆశించాలి.

నూతన ప్రపంచ వ్యవస్థ: వెనుకబడ్డ దేశాల పాత్ర

లిమా, ఆగస్టు 27: నూతన ప్రపంచ వ్యవస్థను రూపొందించటానికి శాంతి మరియు సౌభ్రాతృత్వాలకి నిబంధ విధానం ఒక ముఖ్యమైన శక్తిగా కొనసాగుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు

ఇక్కడ జరుగుతున్న నిబంధ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం అధ్యక్షునికి ఒక సందేశం పంపుతూ శ్రీమతిగాంధి ఈ సమావేశం సమైక్యతను పెంపొందించగలదని, క్లిష్ట సమస్యల వెనుకగల నిర్దిష్ట చర్యలను రూపొందించగలదనీ భారత్ ఆశిస్తున్నదని అన్నారు.

లిమాలో జరుగుతున్న నిబంధ దేశాల మహాసభ అధ్యక్షస్థానానికి పెరూ విదేశాంగమంత్రి శ్రీ డి. లాఫ్లోర నిన్న ఎన్నికైనారు.

ఉపాధ్యక్ష స్థానానికి ఎన్నికైన ఏడుదేశాలలో భారత్, ఈజిప్ట్, యుగోస్లేవియాలు వున్నాయి.

నిన్నటి నిబంధ రాజ్యాం సమావేశంలో ప్రసంగిస్తూ యుగోస్లేవియా ప్రతినిధి పశ్చిమాసియా సమస్య పరిష్కారం ప్రయత్నాలలో నిబంధదేశాలు మరింత ప్రత్యక్షంగా జోక్యం కలిగించుకోవాలని అన్నారు.

ఇస్రాయెల్‌కు సమితి సభ్యత్వం యిస్తూ 1949లోకనర్వ్‌ప్రతినిధి సభ చేసిన తీర్మానాన్ని పునః పరిశీలనకు పెట్టవలసిందిగా కోరాలని సిరియా ప్రతినిధి అన్నారు.

పెనామా నిబంధ దేశాల సంస్థలో చేరగానే పెనామాకాలువపట్ల నిలువబడిన అమెరికా సాయుధ దళాల సైనిక నిన్నాపాలు ప్రారంభమైనవాయని పెనామా ప్రతినిధి అన్నారు. పెనామా కాలువ తమ స్వాంతమనీ, ఆ కాలువపై అమెరికా యుద్ధవిమానాలు నిన్నాపాలు జరిపాయనీ, యిది తమ సార్వభౌమత్వాధికారాన్ని ఉల్లంఘించటమేనని ఆయనఅన్నారు.

నూనెమిల్లులో అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఆగస్టు 27: ప్రకాశం జిల్లా సింగరాయకొండలో శ్రీ శికాకొల్లు సుబ్బారావుకుచెందిన ఒక నూనెమిల్లులో 23వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. రు. లక్షకుపైగా విలువగల ఆస్తి తగులబడిపోయింది. దర్యాప్తు జరుగుతున్నది.

సినిమా కంపెనీ కారు, డబ్బు దొంగిలించిన డ్రయివరుకు శిక్ష

బొంబాయి, ఆగస్టు 27: చిత్రనిర్మాణ సంస్థ యజమానినుండి లక్ష రూపాయలు కాజేసిన కారు డ్రయివరుకు నాంగేళ్ళ కఠిన శిక్ష విధించారు.

రాజు అనే ఈ డ్రయివరు తను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు.

సి. బి. డి. అధికారుల కథనం ప్రకారం— డ్రయివరు రాజు లక్ష రూపాయలు తీసుకుని భార్యతోసహా బెల్జాం వెళ్లిపోయాడు. అక్కడ అతను భార్యపేరుతో ఒక భవనం కొన్నాడు. దొంగిలించిన సొమ్ములో కొంతభాగం పోలీసులు స్వాధీన పరచుకున్నారు.

కొంతకాలం క్రితం రాజు బొంబాయిలో ఒక చిత్ర నిర్మాణ సంస్థ యజమాని వద్ద డ్రయివరుగా పనిచేస్తూ వుండేవాడు. యజమాని బాంకునుంచి తీసుకొచ్చిన లక్షరూపాయలతో అతను పరాయనం చిత్తగించాడు. కారు మాత్రం ఇంకా లభించ లేదు.

లోకో మెకానికల్ సిబ్బంది ప్రతిజ్ఞ

న్యూఢిల్లీ, ఆగస్టు 27: దేశాభ్యుదయానికి, పురోగతికి తాము తీవ్ర కృషి చేయగలమని భారత రైల్వే లోకో మెకానికల్ సిబ్బంది సంఘం ప్రతినిధులు ఇవాళ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సమక్షంలో ప్రతిజ్ఞ బూనారు. ఈ సందర్భంగా కృషికి ప్రతిరూపమైన ఒక సుత్తిని వారు ప్రధానికి బహూకరించారు.

రైలు ఇంజనులు, పెట్టెల భద్రతకు, ప్రమాదాల నివారణకు తాము అంకితమవగలమని కూడా వారు ప్రకటించారు. రైల్వేలలో అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి క్రమశిక్షణను పాటించడానికి తాము సహకరించగలమని కార్మిక ప్రతినిధులు హామీయిచ్చారు.

ప్లూటోనియం-238 ఉత్పత్తి భాభా కేంద్రంలో ప్రారంభం

బొంబాయి, ఆగస్టు 27: ట్రాంబేలోని భాభా అణు పరిశోధనా కేంద్రం అణిక ఆసియాగాలవున్న ముఖ్యమైన ఐసోటోప్ ప్లూటోనియం—238 ని తయారు చేయడం ప్రారంభించింది.

అణ్వాయుధాలను ప్రయోగించే ఈ ఐసోటోప్ అణిక సంవత్సరాలపాటు ఐదు మిందు ఎప్పుడూ ఒకేలా గ్రాముకు 0.56 వాట్ల వేడిని ఉత్పత్తి చేస్తుంటుంది అణుశక్తి శాఖ తన 'న్యూక్లియర్ ఇండియా' ఆగస్టు సంచికలో తెలియజేసింది.

ఈ ఐసోటోప్‌కు రెండు ముఖ్యమైన ఉపయోగాలు వున్నాయని, గుండె సరిగా లేనప్పుడు పెట్టే అణుపేస్‌మేకర్‌కు ఇది తిరుగు లేకుండా ఎనర్జీను సప్లయ్ చేయగలదని, వివిధ అంతరిక్ష పరిశోధనలకు ఇది వేడిని, విద్యుత్తును సప్లయ్ చేయగలదని ఈ పత్రిక తెల్పింది.

పెరాను కనిపెట్టే సాధనాలు, న్యూట్రాన్ ఉత్పాదక యంత్రాలు ముప్పుగు సెక్కువస్తువులకు ఈ ఐసోటోప్‌ను ఉపయోగించుకోవచ్చునని కూడా పత్రిక తెలియచేసింది.

ప్లూటోనియం—238 నుండి వెలువడే వికిరణాలు గామా కిరణాలు ఎక్స్‌రే కాంతి పుంజాల పరిశీలనకు ఉపయోగపడతాయి.

నెప్టూనియం—237 పై ధార్మిక శక్తిని ప్రసరింపజేయడం ద్వారా ప్లూటోనియం—238 ఉత్పత్తి చేయబడింది. భాభా అణు పరిశోధనా కేంద్రంలోని రేడియో కెమిస్ట్రీ విభాగంలో దీనిని ఉత్పత్తి చేశారు.

ఘన పదార్థాలలోని ఐసోటోప్‌ల పరిశీలనకు ఈ కేంద్రంలోని పెట్రోకెమికల్ విభాగంవారు ఒక భారీ స్పెక్ట్రోమీటర్‌ను తయారు చేశారు. మొత్తం రెండుస్పెక్ట్రోమీటర్లను తయారు చేశారు. ఇందులో ఒకటి పంజాబు విశ్వ విద్యాలయంకోసం నిర్మించబడ్డాయి. ఒక్కొక్కదాని ఖరీదు రమారమి ఐదు లక్షల రూపాయలు. దిగుమతి చేసుకుంటే దాని ఖరీదు ఏడు లక్షలు మొదలుకుని పది లక్షల వరకు వుంటుంది.

ఆందోళన తాలూకా ఆర్యవైశ్య సంఘం

మెదక్, ఆగస్టు 25: ఆందోళన తాలూకా ఆర్యవైశ్య సంఘం కొత్త పదవీబాధ్యతలకి ఈ క్రింది కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: అధ్యక్షులు శ్రీ మదిసాయిబ్రి వర సింహారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఈశలంచి రాములు, కార్యదర్శి శ్రీ జాకంటి నీరేశలింగం, సహాయ కార్యదర్శి శ్రీ రంగాలింగయ్య కోశాధికారి శ్రీ పల్లి అంజయ్య, శ్రీయుతులు బంటం దత్తయ్య, సింగారపు శంకరయ్య, బస్య శంకరయ్య, కామ్యాజయరాములు, బుయ్యని నీరేశం, మదిరె లక్ష్మీనారాయణ, కాసాల రఘురాములు, బెజగం విఠల్ కార్య నిర్వాహకవర్గంలో వున్నారు. జోగిపేట వైశ్య భవనంలో జరిగిన ఈ ఎన్నికలకు శ్రీ కల్ల సూర్యనారాయణగుప్త అధ్యక్షత వహించారు.

నిజామాబాద్ జిల్లా పరిషత్ సమావేశం

నిజామాబాదు, ఆగస్టు 26: ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రధాని 20 సూత్రాల ప్రణాళికను అమలు పరచాలని తీర్మానించారు.

కలెక్టరు శ్రీ ప్రతాప్‌కిరన్, పరిషత్ చైర్మన్ శ్రీ కె. ఆర్. రాజారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ శ్రీనివాసరావు, పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీయుతులు కె. పి. రాజారెడ్డి, రాంనాథ్ తమ్మెనార్, రేణుకా దామోదర్‌రావు, గోపాలరావు పరిషత్ కార్యదర్శి శ్రీ బద్రి నారాయణ సమావేశంలో పాల్గొన్నారు.

మద్యనిషేధానికి ఆచార్యభావే విజ్ఞప్తి

వార్ధాగింజ్, ఆగస్టు 27: అత్యవసర పరిస్థితి కాలంలో క్రమశిక్షణ కోసమైనా మద్యనిషేధం తప్పక వుండాలని, వినోబాజీ పాటిస్తున్న ఆచార్య వినోబాభావే నిన్న డాక్టర్ శ్రీమన్నారాయణ్‌కు వ్రాత మూలకంగా తెల్పారు.

కేంద్ర గాంధి స్మారక నిధి అధ్యక్షుడైన డాక్టర్ శ్రీమన్నారాయణ్ నిన్న ఉదయం ఆచార్య వినోబా భావేను కలుసుకుని దేశం అంతటా అందరికీ మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టే ఒక కార్యక్రమాన్ని త్వరలో ప్రకటించే విషయమై తాను ఇటీవల ఢిల్లీలో ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యంతో జరిపిన చర్చలను గురించి తెలియజేశారు.

రాజస్థానులో పూర్తిగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి రాష్ట్రప్రభుత్వం లోగడ నిర్ణయం చేసింది. దానిని వెంటనే అక్షరాలలో పెట్టాలని, 1977 ఏప్రిల్ 1 నాటికి జిల్లాలన్నిటిలో మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలుపరచాలని ఆచార్యభావే కోరారు.

ఉద్యోగిని కొట్టిన సర్పంచ్‌కి కఠిన శిక్ష

నాసిక్, ఆగస్టు 27: నిధి నిర్వహణలో పుణె రాష్ట్ర విద్యుత్పత్తి మండలి ఉద్యోగిపై అభియోగం జరిపినందుకు పయింట్ గ్రామ పంచాయితీ సర్పంచ్ రణదీప్‌పర్‌దేశ్‌కు జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఎన్. ఎన్. పర్దీకర్ రు. 500 జరిమానా మూడుమాసాల కఠిన శిక్ష విధించారు.

పయింట్ గ్రామం యిక్కడికి సుమారు 38 కిలోమీటర్ల దూరంలో వుంది.

సర్పంచ్ తన యింటికి విద్యుత్పత్తి బిల్లు కట్టనందున ఆ ఉద్యోగి అతని యింటికి విద్యుత్ సప్లయి ఆపివేశాడనీ, దీనిపై జరబేజ్, ఆయనపై చేయిచేసుకున్నాడనీ ప్రాసిక్యూషన్ వారు తెలియ జేశారు.

భౌతికశాస్త్ర మర్మాలు తెల్పే అసాధారణ అణు రేణువు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: అమెరికాలో పనిచేస్తున్న ఒక భారతీయ శాస్త్రజ్ఞుడు 'చార్మ్‌డ్ పార్టికిల్' అని పిలువబడే ఒక అసాధారణమైన అణు రేణువును కనుగొన్నారు.

బోస్టన్ సమీపంలోని న్యూటన్‌లో రాష్ట్ర విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర చార్యులుగా పని చేస్తున్న డాక్టర్ ప్యారీలాల్ జైన్, ఆయన విద్యార్థి శ్రీ టి. గిరిల్ తమ రేణువును కనిపెట్టటాన్ని 'ఫిజికల్ రివ్యూ లెటర్స్'లో ప్రకటించబడింది.

అత్యధిక శక్తికి సంబంధించిన భౌతిక శాస్త్రంలో ఇంకనూ తెలియకుండావున్న రహస్యాలను కారణ భూతమైన అటువంటి రేణువొకటి వుండి వుండాలని అనేకమంది ఆశిస్తూ వచ్చారు. ప్రయోగమంతటా పరమాణు విచ్ఛేదంపై పరిశోధనలు జరుపుతున్న శాస్త్రజ్ఞులు ఈ రేణువుకోసం అన్వేషణ సాగిస్తూ వచ్చారు.

ఈ రేణువులను కనిపెట్టడం మొత్తం విశ్వ భౌతిక శాస్త్రంపై విస్తారమైన ప్రభావాన్ని చూపిస్తుందని డాక్టర్ జైన్ తెల్పారు. ఆయన ప్రస్తుతం భారత్‌లో వున్నారు.

ఆయన పి. టి. ఐ. నిలేఖరితో మాట్లాడుతూ. అమెరికా, యూరోప్‌లో అనేక బృందాలు ఈ రేణువును వేర్వేరుగా కనిపెట్టడానికి, దాని ఉనికిని ధృవ పరచడానికి ఇప్పుడు ప్రయోగాలు చేస్తున్నట్లు తెల్పారు.

ఈ అవకతవకలకు కారకులైన వారిపై చర్య తీసుకొనబడుతున్నది.

మదరాసు సహకార షాపుల్లో అక్రమాలు

మద్రాసు, ఆగస్టు 27: ఇక్కడ సహకార సంఘాల నడుపుతున్న 130 చౌకధరల అంగళ్ళను అకస్మాత్తుగా రెండు రోజులు తనిఖీ చేయగా 82 అంగళ్ళలో బియ్యం నిల్వలలో రు. 14000 ఖరీదు చేసే డెబ్బై క్వింటాళ్ళు, రు. 4000 ఖరీదైన చక్కెర, రవ్వ, మైదా తక్కువగా వున్నట్లు కనుగొనబడిందని నిన్న అధికార రీత్యా తెల్పబడింది.

సహకార శాఖకు చెందిన ఎనభైమంది ఉద్యోగులు ఆగస్టు 23, 24 తేదీలలో ఈ అంగళ్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మరికొన్ని అవకతవకలు కూడా జైటు పడ్డాయి. అవేమిటంటే పద్నాలుగు అంగళ్ళలో త్రాసులకు ఇనుపముక్కలు ముప్పగునవి కట్టి సరుకు తక్కువ తూగేట్లు, అవినీతికరమైన పద్ధతులను అనుసరిస్తున్నట్లు కనుగొనబడింది. ఐదు అంగళ్ళలో త్రాసులు సరిగా లేవు. రెండు అంగళ్ళలో అంగడి యజమానుల వద్ద 76 ఫామిలీ కార్డులు వున్నట్లు కనుగొనబడింది.

ఈ అవకతవకలకు కారకులైన వారిపై చర్య తీసుకొనబడుతున్నది.

చిత్ర విచిత్రం

'పేకేటీ-నీకు నీవే సాటి!'

అవాటి 'దేవదాసు'లో భగవాన్ పాత్ర గురుకొచ్చినప్పుడల్లా, 'పేకేటి మన మట్టి పట్నంలో మెతలుబుంటారు. సామాన్యుడు కాడీ పేకేట. విసయోరి, బుద్ధిశాలి, కృషీవలుడు. ముప్పయి అయిదు సంవత్సరాల నుండి చిత్ర పరిశ్రమలో వుంటూ, అంతరివిధ శాఖలను గూర్చి కూలంకషంగా తెల్సుకున్నారు మన పేకేట.

తన నిటారు కౌశలంతో నల్లురిచే బెష్ అన్పించు కుర్రవి భిరాం దర్శకుడిగా కూడా నిరూపణాలంచుకుంటున్నారు. అందుకునిదిర్శనం



ఏమిటంటారా? దాదాపు 25 వారాలుగా అడుతున్న పోక్షుడు చిత్రమే. (ఆ చిత్రానికి ఇండో దర్శకుడు) మనవారు, అందులోనూ మన తెలుగువారు మన పేరుగల మిత్రుల మెప్పు పడయడం మనందరికీ ముదావహం కాదా!

ప్రస్తుతం మరో ప్రయత్నంలోకి దిగారు మన శివరాం. డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించాలే ఛాయ నిశ్చయించారు. ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భాన్ని "తెలుగు తల్లి"లో డాక్యుమెంటరీగా తయారుచేసి, చూపించారు. చిత్రం చూసిన నేను 'పేకేటి' లభించించకుండా పునిదెకి పోయాను. టేకింగ్ అంతనీట్‌గా వుంది. తలకు ఇలాంటి మంచి డాక్యుమెంటరీ చిత్రాన్ని తీసుకోడానికి అవకాశాలు కల్పించిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగారికి, విద్యాశాఖ, లలిత కళాభాషాభివృద్ధికు తన విషయపూర్వక అంజలులు ఘటిస్తూ, వారికెప్పుడూ కృతజ్ఞుడిగా వుం టను అంటున్నారు పేకేట.

నటులకు తోటి నటుడుగా, దర్శకులకు సాటి దర్శకుడిగా, నిర్మాతలకు వారిలో ఒకడిగా వుంటూ, నా మిత్రులు అంటూ ఇర్షలిస్తూంటే జారీగా గడిపే పేకేటిని ప్రశంసించడం తప్పా?

--శ్రీనివాస్.

చిత్ర సమీక్ష:

అమానుష్

పెద్దరోడ్ల పట్టినవారిని దిండనతో కాక మంచి మాటలతో సన్మార్గంలో పెట్టవచ్చునని మహాత్ములయినవారందరూ చెబుతూ వస్తున్న మాట. ఈ మాటకు ప్రాధాన్యమిస్తూ ప్రముఖ దర్శక నిర్మాత శక్తిసామంత తీసిన పల్లె చిత్రం "అమానుష్"లో ఉన్నతమైన సాంకేతిక విలువలు ఉన్నాయి.

ధనియాఖాలీ అనే బెంగాలీ గ్రామంలో ప్రెసిడెంట్ మహిమ్‌బాబు కుట్రవల్ల ప్రియురాలికి దూరమయి జైలుపాలయి, ఆ తరువాత త్రాగుబోతుగా తయారయిన మధుసూదన్ దాస్ చౌధురిని ఆ వూరికి కొత్తగా వచ్చిన సోలీస్ ఇన్‌స్పెక్టర్ భువన్‌సేన్ ఎలా మంచి మార్గంలో పెట్టాంది ఈ చిత్రంలో చూపించారు.

మధుసూదన్‌రాయ్ చౌధురిగా ఉత్తమ్ కుమార్, మహిమ్‌గా ఉత్పలదత్, భువన్ సేన్‌గా అనిల్ చటర్జీ, మధు ప్రేయసి రేఖగా పర్బిలాటాకార్, పల్లె యువతి దిబ్బూగా ప్రేమనారాయన్ ఒకరితో ఒకరు పోటీ పడి నటించారని చెప్పవచ్చు.

ఈ చిత్రంలో ప్రధానంగా మెచ్చుకోవలసింది అలోక్‌దాస్‌గుప్తా ఫోటోగ్రఫీ. గంగా తీర ప్రాంతంలోని గ్రామీణ దృశ్యాలను, సంధ్యా సమయాన్ని వర్ణించిన దృశ్యాన్ని ఆయన అద్భుతంగా చిత్రీకరించారు. శ్యామల్‌మిత్రా సంగీతం దీనికి మరింత బలం చేకూర్చింది. శక్తిసాదరాజ గురు కళ అచ్చం తెలుగు నాట కథలా ఉంటుంది.

క్రయిమ్ చిత్రాలతో విసుగెత్తిపోతున్న హిందీ చిత్రాభిమానులకు "అమానుష్" బాగా నచ్చుతుంది. చిత్రం నీటుగా ఉండడమే ఇందుకు కారణం. ఆంధ్రలో సుగుణా ఫిలిమ్స్‌వారు ఈ చిత్రాన్ని ఆగస్టు 22న విడుదల చేశారు.

--వెంకట్రావ్

'కాల నిర్ణయం-అంతర్జాతీయ దినరేఖ'

ఆర్యా, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు IX వ్రాసు సాంఘికశాస్త్రమును ప్రచురించినారు. పీఠికలో "ఈ పాఠ్య గ్రంథములో అనేక లోపములుండవచ్చును. విద్యాలయములలో దేనిని ఉపయోగించు ఉపాధ్యాయులు తదితరులు ఈ లోపము లను కమిటీ వారి దృష్టికి తీసుకొని రావలయునని ప్రార్థన." అని వ్రాయబడి ఉన్నది. ఆ కమిటీ వారి చిరునామా మాత్రము ప్రకటింపలేదు. కావున నా సంశయమును ఈ పత్రికా ముఖముగా తెలియ బరచదలచితిని. భౌతిక భూగోళ శాస్త్రమునందు మూడవ పాఠము (కాల నిర్ణయము, అంతరాతీయ దినరేఖ)ఇందు ఆఖరి పేరాలో పరస్పరం నిరుద్ధమైన విషయములు వ్రాయబడినవి. అంతర్జాతీయ దినరేఖ "పడమటి నుండి తూర్పునకు ప్రయాణము చేయు వోడ ఈఅంతర్జాతీయ దినరేఖను దాటినచో ఆ తేదీకి ఒకరోజును తగ్గించాలి. ఉదా : తూర్పునకు ప్రయాణము చేయుచున్న వోడ సోమవారం ఉదయం 7 గంటలకుతన రేఖ దాటిన అదివారం ఉదయం 7 గంటల సమయంగా మారుతుంది." గ్రంథకర్తలు సూచించినట్లు సోమవారమునకు ఒకరోజును తగించితే మంగళవారము ఎలా వస్తుంది ?

పేరా చివరలో కూడా "అంటే ఒక వోడ తూర్పునకు ప్రయాణిస్తూ ఈ రేఖను దాటితే ఒకరోజు కలపడం, అదే వోడ పడమటి దిశకు ప్రయాణముచేస్తే ఒక రోజు తగ్గించడం చేయాలి" అని ఉంది. ఇది ముద్రారాక్షసము కాదని స్పష్టముగా తెలియుచున్నది. గ్రంథ రచయితలు అభిప్రాయమును వ్యక్తీకరించ ఉంలో పొరపడ్డారని భావించాలి. యదార్థమునకు తూర్పు దిశగా పయనించే వోడ ఈ అంతర్జాతీయ దినరేఖను దాటినచో ఒకరోజును తగ్గించాలి. పడమటి దిశగా పయనించే వోడ ఈ రేఖను దాటిన ఒక రోజును కలుపుకొనాలి ఉదాహరణకు ఒక వోడ తూర్పునకు ప్రయాణం చేస్తూ ఈ అంతర్జాతీయ దినరేఖను ఆదివారం ఉదయం 7 గంటలకు దాటిన అది శనివారము ఉదయం 7 గంటల సమయముగా మారుతుంది. ఆవే వోడ పడమటికి పయనిస్తూ ఈ రేఖను శనివారం ఉదయం 7 గంటలకు దాటితే అది ఆదివారం ఉదయం 7గంటలు సమయంగా మారుతుంది.

బోయినపల్లి రామారావు, సి. వి. ఆర్. జి.ఎస్.హెచ్. స్కూలు నిజయవాడ—2.

ఇంజనీరుల దుస్థితి

ఆర్యా, 1973వ సంవత్సరం డిసెంబరు నెల గత సంవత్సరము మార్చి నెలల్లో ఆంధ్రప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీబోర్డు వారిచే నియుక్తమైన ఉన్నతాధికారసంఘం (చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు మరియు సెక్రటరీ) చేత రాష్ట్రమంతటిలోని విభిన్న ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిలు మంచి పిలువబడిన దాదాపు రెండు వేలమంది నిరుద్యోగులైన ఇంజనీరింగ్ పట్టభద్రులు (ఎలక్ట్రికల్, మెకానికల్, టెలికమ్యూనికేషన్), ఇంటర్వ్యూ చేయబడిరి. వీరిలో బోర్డువారు 350 మందిని మాత్రమే ఎన్నికచేసి తమ సంస్థలో శిక్షణ యిచ్చుటకు ఉత్తర్వులు జారీ చేసిరి. సదరు శిక్షణాకాలము 9 నెలలు మాత్రమే. ఆ శిక్షణాకాలము గత సంవత్సరము డిసెంబరు నెలతో ముగిసినది. రాష్ట్ర ప్రభుత్వమువారు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారము శిక్షణాకాలము ముగిసుగనే ఇంజనీరింగ్ పట్టభద్రులను బోర్డు జూనియర్ ఇంజనీర్లుగా రిక్రూట్ చేసుకొనవలసియున్నది. కాని బోర్డుయాజమాన్యము దానికి వ్యతిరేకముగా శిక్షణాకాలమును వివక్షణా దశిగముగా సాగించుచున్నది. ఇంజనీరింగ్ పట్టభద్రులను జూనియర్ ఇంజనీర్లుగా నియమించకుండా తాత్సారముచేయుచున్నది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ఆఫీసర్లు మాకు శాశ్వత ఉపాధి లభించినదన్న ఉద్దేశముతో మా పేర్లను వారి రికార్డుల నుండి తొలగించినారు. ఆ విధముమనువారు మాకు గతకనంవత్సరము మార్చి నెలలోనే వ్రాత పూర్వకముగా తెలిపినారు. అందువలన మాకు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో నున్న సీనియారిటీ పోయినది. కాగా ఈమధ్య కాలములో పి.డబ్ల్యు.డి. వారు మాకు జూనియర్లయిన ఇంజనీరింగ్ పట్టభద్రులను ఇంటర్వ్యూ చేయకనే వారికి ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో నున్న సీనియారిటీలను బట్టి జూనియర్ ఇంజనీర్లుగా రిక్రూట్ చేసుకొనియున్నారు. కాని బోర్డు యాజమాన్యము మాకు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలో సీనియారిటీ వుండి తగు నిధముగా ఇంటర్వ్యూ చేయబడ్డప్పటికిని నమ్మునను జూనియర్ ఇంజనీర్లుగా రిక్రూట్ చేసుకొనుటకు తటపటాయిస్తూ తన మొండి వైఖరిని ప్రదర్శించుచున్నది. మేము అనేక పర్యాయములు మా భాధ నివారణల గురించి ఆందోళన చెందుచూ మా సాధక బాధకాలను నివేదనముగా బోర్డునకు విన్నవించుకొంటిమి. మా విన్నపములన్నియు వెనిటి వాని చెవిలో శంఖము పూరించిన చందమున నిష్ప్రయోజనములైనవి. పై పెచ్చు గీరుచుట్టు మీద రోకటిపెట్టునట్లు బోర్డు యాజమాన్యము ది 10.7.75వ తేదీన మాకు ది 16.7.75వ తేదీ తరువాత కానుండు మరల ఇంటర్వ్యూలు జరిపించుటకు ఉత్తర్వులు పంపించినది. దీనివలన కొద్దిమందిని మాత్రమే జూనియర్ ఇంజనీర్లుగా చేర్చుకొని మిగతావారి సందర్శిని నిర్దాక్షిణ్యముగా ఇంటికి పంపివేయు తలంపులో బోర్డు యాజమాన్యము వున్నదని అభిప్రాయము లేటలెల్లమగు చున్నది.

ఇటు రాష్ట్రప్రభుత్వమువారు లటు కేంద్ర ప్రభుత్వమువారు కూడా "5 లక్షల మందికి ఉపాధిపథకము" అని శిర్షికయొక్క ముఖ్యోద్దేశము మంట కలపివేయకుండా బోర్డు యాజమాన్యము యొక్క మొండి వైఖరిని మార్చి సదరు ఇంజనీరింగ్ పట్టభద్రులకు తగు న్యాయము చేకూర్చి కుటుంబములచున్నవారి మనస్సులను పూరట పరచి వారు భావిభారత పౌరులుగా ఎదుటకు తగు సత్కరచర్యలకు పూనుకోగలరని ఆశించవచ్చునా ?

జి. సి. హెచ్. చెంచయ్య, బి. ఇ., సెక్రటరీ, ఏ. పి. ఎస్. ఇ. బి. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీస్ అసోసియేషన్, విజయవాడ.

బస్సు ప్రయాణీకుల ఇక్కట్లు

ఆర్యా, ఆర్. టి. సి. వారు ప్రయాణీకుల ఎడల ఏ విధమైన గౌరవమూ సేవా భావం చూపటం లేదు. ఇందుకు ఈ క్రింది నా అనుభవాన్ని తెలుపదలచినాను. 13.8.75 వ తేదీన సాయంకాలం 4.30 గంటలకు పాలకొల్లు (వ. గ. జిల్లా) బస్సు స్టాండులో ఉన్న నరసాపురం - తాడేపల్లిగూడెం (నరసాపురం) బస్సు వద్దకు వెళి, కండక్టరును అత్తిలికి రెండు టిక్కెట్లు అడిగాను. అతడు "లేవు - అక్కడ తప్పకో - వెళ్లు" అన్నాడు. నేను మరొకసారి టికెట్టు కొరకు అడుగగా "ముందు బయటకు దిగు — లేకపోతే బయటకు గెంటుతాను" అన్నాడు. మర్యాద

ఫాసిజం వ్యతిరేక మహాసభ: జలగంచే ఆగస్టు 30న ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 27: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు భగ్నమైన రెండవోలు పాలు జరిగే ఫాసిజం వ్యతిరేక (స్వేచ్ఛ లాదు) మహాసభను ఆగస్టు 30వ తేదీన ప్రారంభిస్తుంది జరుగుతాయి.

సికింద్రాబాద్ హైదరాబాద్‌లో నిర్వహించబడిన "మ్యూజిక్‌నగర్" లో ఆరోజు సాయంత్రం 7 గం. లకు ఈ ప్రారంభోత్సవం కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన జరుగుతుంది.

కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్, పార్లమెంటు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్త, రాష్ట్ర మంత్రులు శ్రీ పి. లింగారెడ్డి, శ్రీ పి. నరసారెడ్డి ప్రభృతులు ఈ సభలో ప్రసంగిస్తారు.

ఈ మహాసభ నిర్వాహక సంఘం అధ్యక్షుడు, మంత్రి శ్రీ అంజయ్య నేటినుండి వివిధ విభాగాలలో మాట్లాడుతూ, దేశంలో ఫాసిస్టు శక్తుల ఆరాచకాలతో ఏర్పడుతున్న దుష్పరిణామాల నుండి ప్రజాస్వామ్యం మనుగడకు ఎటువంటి ప్రమాదం రాకుండా మాడవలసిన బాధ్యత ప్రజాస్వామ్యంలో నిశ్వాసం వున్నవారందరిపైన వున్నదనీ, ఈ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు తమకు చేయూతనివ్వాలనీ విజ్ఞప్తి చేశారు. మహాసభలో భిన్నాభిప్రాయాలు గల అన్ని రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు, న్యాయవాద, మహిళా, రచయితల, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొంటున్నారని కూడా ఆయన చెప్పారు. రెండు రోజుల మహాసభలో వివిధ విషయాలను గూర్చి గోష్ఠులు జరుగుతాయి. రాష్ట్ర స్థాయిలో ఇటువంటి మహాసభ వచ్చే మాసాంతంలో జరుగుతుందని ఆయన తెలిపారు.

పోర్చుగల్ అధ్యర్థన: ఆస్ట్రేలియా నిరాకృతి

కాన్‌బెరా, ఆగస్టు 27. పోర్చుగీస్ తూర్పు టిమోర్‌లో జరుగుతున్న పరిణామాన్ని అణచి వేయడానికి స్వేచ్ఛగా ఇండోనేషియా పోర్చుగల్ చేసిన అభ్యర్థనను ఆస్ట్రేలియా తిరస్కరించింది.

తప్పుడు తూకాలు, కొలతలవల్ల ప్రజలకు 2 వేల కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 27: తప్పుడు తూకాలు, కొలతలవల్ల ప్రజలకు 2 వేల కోట్లు నష్టం వస్తుందని కేంద్ర పారిశ్రామిక, వాణిజ్య శాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. జగజీవన్ రామ్ నిన్నరాత్రి ఢిల్లీ ఎస్.డి.ఎ.లో పేర్కొన్నారు. కల్తీ, నకిలీ సరుకులు మార్కెట్లో విరివిగా లభించేలా చేయడంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. నిరక్షరాస్యులు తమ హక్కులను గుర్తించేటట్లు చేయడంలో ప్రభుత్వం శ్రమ కృషిచేస్తున్నదన్నారు. నిరక్షరాస్యులకు తమ హక్కులను గుర్తించేటట్లు చేయడంలో కనుమరుగు పెట్టిందన్నారు.

రాష్ట్రంలో నిఘా విభాగం దాడులు లక్షల విలువైన సరుకు పట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 27: రాష్ట్రంలోని నిఘా విభాగం వారు గత నెలరోజుల్లో అనేక ప్రాంతాలలో దాడులు జరిపి లక్షలాది రూపాయల విలువగల దొంగసరుకును పట్టివేశారు. ఈ దాడుల సందర్భంగా పలువురిని అరెస్టు చేసి కేసులు పెట్టడం జరిగింది.

నెల్లూరు జిల్లా నిఘా విభాగం అధికారులు గత 18వ తేదీన పూటుకూరు గ్రామంలోని ఒక మిల్లుపైనా, గిడ్డంగులపైనా దాడి చేసి 23 బస్తాల బియ్యం, 58 బస్తాల ఎరువులు, 530 బస్తాల ధాన్యం పట్టుకున్నారు. వీటి విలువ దాదాపు రు. 38వేలు. తమిళనాడుకు దొంగదారిగా చేరవేయటానికి యివి ఉద్దేశించబడినవని తెలుస్తున్నది. ఈ సందర్భంగా ఎస్. కె. కాలేషాను అరెస్టు చేసి కేసు రీజిస్టర్ చేశారు

చిత్తూరుజిల్లా అధికారులు ఆగస్టు 19న శ్రీకాళహస్తిలోని శ్రీ అన్నం రామలింగయ్య చెట్టి దుకాణంపై దాడిచేసి 334 బస్తాల బియ్యాన్ని, 167 బస్తాల నూకలను పట్టుకున్నారు. వీటివిలువ రు. 130,000. తనిఖీ సమయంలో వివిధ నిబంధనలు ఉల్లంఘించి జరిపినట్లు తేలినందున ఈ సరుకును పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అన్నం మల్యాలయ్య చెట్టిని అరెస్టుచేసి కేసు పెట్టారు.

విజయవాడ నిఘా విభాగం అధికారులు గుంటూరు జిల్లాలోని నరసాయపాలెం వద్ద కావూరి ప్రకాశం జిల్లాలోని దొంగదారిగా చేరవేయబడుతున్న 198 బస్తాలధాన్యాన్ని పట్టుకున్నారు. ఈధాన్యంవిలువరు.17820 దొంగదారిగా రవాణాచేస్తున్న వారిపై కేసులు పెట్టబడ్డాయి.

నిఘా జిల్లా అనకాపల్లిలోని నీతారం ఫీడ్స్‌పై దాడి చేసిన అధికారులు బ్లాక్ మార్కెటింగ్‌కు ఉద్దేశించబడిన 87 బస్తాల సిమెంటును పట్టుకొని శ్రీ పి. చిదంబరంను అరెస్టు చేసి కేసు పెట్టారు.

కర్నూలు జిల్లా యమ్మార్ గ్రామంలోని శ్రీ తిమ్మయ్య గృహంపై దాడి చేసిన అదేని అధికారులు బ్లాక్ మార్కెట్ కుదేశించబడిన 101 బస్తాల ఎరువులను పట్టుకొని నిందితుణ్ణి అరెస్టు చేశారు.

డా. హార్డికర్ కాలధర్మం

ఎ. ఐ. సి. సి. సంతాపం

హుబ్లీ, ఆగస్టు 27: సుప్రసిద్ధ సంఘ సేవకుడు, స్వాతంత్ర్యయోధుడు హిందూస్థాన్ సేవాదళ్ స్థాపకుడు డా. ఎస్. ఎస్. హార్డికర్ ఎవా ఉదయం ఘటప్రభలో కర్ణాటక ఆరోగ్య సంస్థలోని తమ నివాసంలో స్వర్గస్థులయ్యారు. ఆయనకు 87 సంవత్సరాలు.

డా. హార్డికర్ మృతివార్త ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సిబ్బంది, కార్యాలయ నిర్వాహకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. డా. హార్డికర్ దేశానికి చేసిన నిస్వార్థ సేవను యువతరం అదర్శంగా గ్రహించాలనన్న ఆశాభావాన్ని వారు ఒక తీర్మానం ద్వారా వెల్లడించారు.

గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికలు

ప్రతిపక్షాలకు జనసంఘం పిలుపు

అహమ్మదాబాదు, ఆగస్టు 27: గుజరాత్‌లో స్థానిక స్వపరిపాలనసంస్థలకు జరుగనున్న ఎన్నికలలో కమ్యూనిస్టు తర ప్రతిపక్షాలు అన్నీ ఒకటిగానే జనతాఫ్రంట్ గుర్తుపై పోటీచేయాలని జనసంఘ రాష్ట్ర విభాగం పిలుపు యిచ్చింది.

24వ తేదీన యువ్రుడి జరిగిన జనసంఘ కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించబడిందని రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ జితేంద్ర గజేంద్రగడ్కర్ ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఫ్రంట్ పార్టీలన్నీ ఒకేఎన్నికల చిహ్నంపై పోటీచేయాలనే విషయంలో తమపార్టీ పట్టు పట్టబడనికూడ ఆయన పేర్కొన్నారు.

స్థానిక స్వపరిపాలన సంస్థలకు త్వరలో ఎన్నికలు జరుపగలమని ఫ్రంట్ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది, ఈమేరకు ప్రస్తుత ప్రభుత్వం ఇప్పుడు అమలు చేయుచున్నదని జనసంఘ్ కార్యకర్తల సమావేశం ఒక తీర్మానంలో కోరిందని శ్రీ గజేంద్రగడ్కర్ తెలియజేశారు.

ఆస్తుల విలువను తగ్గించి చూపినవారికి జైలుశిక్ష

బొంబాయి, ఆగస్టు 26: స్థిరచరాస్తుల విలువను అక్రమాలకు పాల్పడుతూ తక్కువగా చూపించినవారికి 6 నెలలనుండి 7 సంవత్సరాల వరకూ జైళ్లలోనూ, జరిమానాలు విధించబడుతాయని కొత్త నిబంధనలు కఠినశిక్ష విధించే అవకాశంవుందని బొంబాయి హోంశాఖ మంత్రి శ్రీ వి. వి. కులకర్ణి వెల్లడించారు. కేంద్ర అనుమతించగానే ఈ కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు.

ఆస్తివిలువలో లక్షరూపాయలకన్నా తక్కువ మొత్తాన్ని చూపించినవారికి ఈ కొత్త నిబంధనల ప్రకారం 3నెలల కఠిన శిక్ష విధించబడుతుందని ఆయన తెలియజేశారు.

జనసంకోచం పరిసర ప్రాంతాలలోనూ భవనాల నిర్మాణంలో గుప్తధనాన్ని నిక్షేపించినవారిని పసిగట్టడానికి నియమించబడిన ప్రత్యేక అధికారుల బృందం 40 మంది భవనాలను సోదాచేసిందని, ఈ 40 మంది అధికారులలోనూ రాజకీయ విభాగం ఇప్పుడు మళ్లీ కొత్తగా అందనాచేస్తుందని ఆయన తెలిపారు.

ఒ హోటల్ లోపల లోపల రాజకీయాలు, అన్ని విధాల నిర్బంధాలనూ తుంచివేసి దోపిడీలు జరిపిస్తున్నారు. ఈ రోజున అధికారం రాజకీయ అధికారులు దుర్వినియోగాలకు పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతూ ఇష్టమైనట్లు ప్రవర్తిస్తూ ఇష్టమైనట్లు ఆడుతూ ఇష్టమైనట్లు ఆడుతూ ఇష్టమైనట్లు ఆడుత

కంపెనీ వివాదాలు పరిష్కరించే ధర్మాసనాలు

తిరుపతి, ఆగస్టు 26: కంపెనీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి దేశంలోని వాయుగు ప్రాంతాలలో ప్రభుత్వం త్వరలో కంపెనీ చట్టం ధర్మాసనాలను ఏర్పాటుచేస్తుందని కేంద్ర వ్యాయ శాఖ, కంపెనీ వ్యవహారాల మంత్రి డాక్టర్ సరోజినీ మహిషి చెప్పారు.

ఇటువంటి ధర్మాసనాలు ప్రారంభంలో దక్షిణ భారత్‌లోని ఒక రాష్ట్రంలో, ఉత్తర భారత్‌లోని ఒక రాష్ట్రంలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఏర్పాటు చేయబడతాయని ఆమె తెల్పారు.

రెజిస్ట్రేషన్లలో ప్రాంతీయ భాషలలో బిల్లులను ప్రవేశపెట్టాలని, వాటి ఇంగ్లీషు ప్రతులను కేంద్రానికిపంపాలనిభారతప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందని, అప్పుడు, ప్రాంతీయ భాషలో ఉన్న బిల్లు అసలైనదిగా ఇంగ్లీషు ప్రతి అనువదింపబడినదిగా రూపొందుతాయని ఆమె చెప్పారు.

ఇంచుమించు అన్ని రాష్ట్రాలు రాజ్యాంగాన్ని సివిల్ ప్రొసీజర్, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లు మున్నగు వాటిని ప్రాంతీయ భాషలలో అనువదించే పనికి పూనుకున్నాయని, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటకలు ఈ కార్యాన్ని ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేయనున్నాయని, తమిళవాడుకు ఇంతకన్నా కంత ఎక్కువ కాలం పట్టవచ్చునని ఆమె తెలియ జేశారు.

స్త్రీలకు పురుషులతో సమాన వేతన లివ్వడానికి ప్రభుత్వం తగు శాసనాన్ని తెస్తుందని, అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ఇది స్త్రీల కొక కానుక కాగలదని ఆమె తెల్పారు.

విన్న ఇక్కడి కేంద్రీయ సంస్కృత విద్యా పీఠంలో ఆకాశవాణి సంస్కృత సలహా సంఘ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సాయంత్రం పూట కూడా సంస్కృతంలో వార్తలు ప్రసారం చేయాలన్నకోర్కెను సభ్యులు పునరుద్ఘాటించారని, ప్రభుత్వం అతి త్వరలో ఈ సూచనను సముఖంగా పరిశీలించ గలదని తాను హామీ ఇచ్చానని ఆమె చెప్పారు.

విశాఖ జిల్లాలో బాక్సయిట్ గనులు

హైదరాబాద్, ఆగస్టు 27 . విశాఖ జిల్లాలోని ఆనందగిరి ప్రాంతాల గొలికొండ, రక్త కొండలలో 240 లక్షల టన్నులు, చింత పల్లిలో 4000 లక్షల టన్నుల బాక్సయిటు లభించే సూచనలు కనుపించాయని ఎక్సయిజు గనుల శాఖా మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఇవాళ ఆంధ్రపత్రికతో ప్రతినిధికి చెప్పారు.

అక్కడ విదేశీ వ్యవస్థతో కలిసి మూడు నాలుగు వందల కోట్ల రూపాయలతో అల్యూమినియం ఫాక్టరీ పెట్టే విషయంలో పిలైనంత త్వరలో తాము ఢిల్లీ వెళ్లి మాట్లాడదలచామని మంత్రి అన్నారు.

కడపజిల్లా మంగం పేటలో ఆం. ప్ర. ఖనిజ సంస్థవారు బెరైటు గనులు త్రవ్వబోతున్నారని చెప్పారు. రామగిరిలో బంగారు, వజ్రకూరులో వజ్రాల అన్వేషణ కేంద్ర సంస్థ చేస్తోందన్నారు

ప్రభుత్వం వేసిన సెస్సువల్ల ఈ ఏడాదికి వచ్చే 60 లక్షల రూపాయలు గనుల లగ్గిర రస్తాలు, దీపాలు, కార్మికులకు సౌకర్యాల కలిగించడానికి వినియోగిస్తామని తెలిపారు.

పాలల్లో నీరుకల్తీ: ముగ్గురికి జుల్మానా

రాజమండ్రి, ఆగస్టు 26 : పాలల్లో నీరు కలిపినందుకు ఆహార కల్తీ చట్టంలోని 248(1) వ సెక్షనుక్రింద గోదావరి రైలు స్టేషన్ ఫుట్‌పాత్ స్టాల్ కంట్రాక్టరు వి. అప్పారావు, మేనేజరు విశ్వనాథ్, స్టాల్ తాలూకా వ్యాపారి విశ్వనాథ్ విజయకుమార్‌లకు తృతీయ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ డి. సత్యనారాయణరెడ్డి తలా వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో వారు కఠినశిక్ష అనుభవించాల్సి వుంటుంది.

ఈ కేసును రాజమండ్రిలోని రైల్వే ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. సూర్యనారాయణ నిర్వహించారు. 1974 జులై 24 న ఈ కేసు నమోదు చేయబడింది.

రాష్ట్ర స్టాప్ వెండర్ల సంక్షేమ సంఘ తీర్మానం

మార్కాపురం, ఆగస్టు 24: ఆంధ్ర ప్రదేశ్ స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘకార్యవర్గ సమావేశము ఇటీవల ఇక్కడ శ్రీ శీలిరాజు గుండయ్య అధ్యక్షతన జరిగింది. ప్రధాని యిందిరాగాంధి పేదవర్గాల అభ్యున్నతికి 20 సూత్రముల ఆర్థిక కార్యక్రమము ప్రకటించినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ ఆమెకు తమ సంపూర్ణ సహకారాన్నందించటానికి ఏకీభవముగా తీర్మానించారు. కార్యదర్శి శ్రీ గ్రంథి సత్యనారాయణ అభినందనలతో కార్యక్రమము ముగిసింది. (స్వ. వి.)

రంగస్థల పోటీలు

అనంతపురం, ఆగస్టు 24: జిల్లా ఎన్.జి.ఓ.ల సాంస్కృతిక సంఘం లక్సెట్టిపేటలో నాటక, నాటిక ఏకపాత్రాభినయ సంగీత, నృత్య పోటీలు జరుపనిశ్చయించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంస్థలు బాంకులు ఇతర ప్రయివేటు సంస్థలలో పనిచేయు ఉద్యోగస్థులకు, వారి సమాజములకు మాత్రమే ప్రవేశం వుంటుంది. రాష్ట్రేతరులకు కూడా ప్రవేశార్హత కలదు. పాల్గొన దలచేవారు సెప్టెంబరు 10 లోగా సంస్థ కార్యదర్శి కె. మల్లేశ్వరయ్యకు వ్రాసి వివరములు పొందవచ్చును.

తిరుపతి వెళ్లే యాత్రికుల బస్సుకు ప్రమాదం

పూనే, ఆగస్టు 27: బొంబాయి నుంచి తిరుపతి వెళ్తున్న ఒక ప్రైవేటు లగ్జరీ బస్సు ఇక్కడికి దగ్గరలోని దేహూ రోడ్డు వద్ద అదుపుతప్పి తలక్రిందులైంది. ఫలితంగా 22 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

వీరిలో నలుగురిని సాసూన్ జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. స్వల్పంగా గాయపడిన మిగతా 18 మందిని కొద్దిపాటి చికిత్సానంతరం విడుదల చేశారు. ఆస్పత్రిలో వున్న నలుగురూ కూడా ప్రమాద స్థితిని తప్పించుకున్నారని తెలియ చేయబడింది.

కర్నూలు పట్టణంలో ప్రాంతీయ అంతర్జాతీయ మహిళాసదస్సును రాయలసీమ ప్రాంతీయమండలి అధ్యక్షురాలు శ్రీ కె.బి. నరసప్ప ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తున్నప్పుడు తీసిన చిత్రం. ఫోటోలో రాష్ట్ర సంక్షేమసలహామండలి అధ్యక్షురాలు శ్రీమతి చెల్లాయమ్మ కృష్ణయ్య, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి వున్నారు.

పంచాయతీ రాజ్య ఉపాధ్యాయ కార్యవర్గం

వరంగల్లు, ఆగస్టు 26: ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్య ఉపాధ్యాయుల సమాఖ్య వరంగల్లు జిలా విభాగం హనుమకొండలో సమావేశమై 1975వ సంవత్సరానికి క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

అధ్యక్షుడు—శ్రీ జి. సత్యనారాయణరావు (ప్రధానోపాధ్యాయుడు, కొండాపురం), ఉపాధ్యక్షుడు—శ్రీ కె. వి. ఎస్. రెడ్డి (మహబూబాబాద్). శ్రీ కె. సి. కేశవులు (ములుగు), ప్రధాన కార్యదర్శి—శ్రీ కె. నరసింహారెడ్డి (ప్రధానోపాధ్యాయుడు, ధర్మారం) కార్యదర్శులు: శ్రీ యుతులు టి. రామమూర్తి, జి. రాజయ్య, సి. హెచ్. సత్యయ్య.

రైతులకు ఆళ్ళగడ్డ భూమి తనఖా బాంకు ఋణ సహాయం

ఆళ్ళగడ్డ, ఆగస్టు 24: ప్రపంచ బాంకు పథకము క్రింద ఆళ్ళగడ్డ భూమితనఖాబాంకు ట్రాక్టర్లు కొనగోలుకు 75—76సం.లో 10 లక్షల రూపాయలరుణం ఇవ్వ నిశ్చయించింది. ఇందుకు గాను రైతుల 18 దరఖాస్తులు స్వీకరించబడినవి. ఇంతవరకు 9 దరఖాస్తులను పరిశీలించి 5 లక్షలు మంజూరు చేయబడినవి. మిగిలిన 9 దరఖాస్తులలో 7 దరఖాస్తులు బాంకు పరిశీలనలో వున్నవి. 2 దరఖాస్తులు, దరఖాస్తుదారులు భూగరిష్ఠ పరిమితి చట్టము క్రింద నున్నందున త్రోసి పుచ్చబడినవి. 20 బావుల త్రవ్వకమునకు యీ బాంకు రైతులకు 1 లక్ష 56 వేల రూపాయలు ఋణము మంజూరు చేసింది. పశువుల శాలలు నిర్మించుకొనుటకు, భూమిని అభివృద్ధి చేసుకొనుటకు కూడ యీబాంకు 75.76 లో యింతవరకు రూ. 30,800 ఋణముక్రింద మంజూరు చేసింది.

చెంచు ప్రజల సంక్షేమ కార్యక్రమాలకై విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 27: ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకాలో 29 గ్రామాలలో కడు హీనస్థితిలో నివసిస్తున్న చెంచుజాతి ప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం వెంటనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని శాసనసభ్యుడు శ్రీ యం. నాసిర్ బేగ్ నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు వినతిపత్రం సమర్పిస్తూ కోరింది.

స్వాతంత్ర్య సాధనకు పూర్వము, తరువాత ఈ 29 గ్రామాలలోవున్న నాలుగువేల చెంచు కుటుంబాలకు ప్రభుత్వం భూములు ఇచ్చిందనీ, కానీ పట్టాలివ్వలేదనీ, ఆ పట్టాలు వెంటనే ఇప్పించి, మంచినీటి బావులు త్రవ్వించడం, చెర్వులకు మరమ్మత్తులు చేయడం, వ్యవసాయ పరికరాలు, ఋణాలు సమకూర్చాలనీ, ఎర్రగొండపాలెం నుంచి శ్రీశైలంకి రోడ్డు నిర్మించాలనీ, పాలట్లగ్రామంలో మరొక కొండజాతి పాఠశాల నెలకొల్పాలనీ, అనుపత్తి పెట్టాలనీవారు కోరారు.

ప్రతినిధివర్గంలో ఎర్రగొండపాలెం చెంచు అభివృద్ధి సంఘం కన్వీనరు సాల్వాయి చెంచు వెంకమ్మ కూడా వున్నారు.

వినతి పత్రం ప్రతులను గిరిజన సంక్షేమ మంత్రికి, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి డైరెక్టర్లకు కూడా వారు సమర్పించారు.

తొలగించిన ఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగాలు

అనంతపురం, ఆగస్టు 26: గుంతకల్ అరబిక్ హైస్కూలులోని ఉపాధ్యాయులను కరస్పాండెంట్ తొలగించిన సందర్భంలో శాసనమండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు కొందరు ఉపాధ్యాయులతో అనంతపురం జిల్లా విద్యాధికారి శ్రీమతి యన్. లక్ష్మీదేవిని కలుసుకొని చర్చించారు.

ఆమె సంగతి సందర్భాలను పరిశీలించి, వెంటనే తొలగింపబడిన ఉపాధ్యాయులందరిని తిరిగి ఉద్యోగంలో నియమించవలసిందిగా మేనేజిమెంటుకు ఉత్తర్వులు జారీ చేశారు.

సత్వరచర్య తీసుకున్నందుకు శ్రీ పి. భుజంగరావు జి. వి. అధికారిని అభినందించారు. (స్వ. వి.)

జాతీయ బహుమతి పొందిన ఉపాధ్యాయుని మృతి

అనంతపురం, ఆగస్టు 26: స్థానిక శ్రీ సాయిబాబా హైస్కూలులో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడుగా వుండి, జాతీయ బహుమతి పొంది రిటైరైన శ్రీ సి. వి. రామరావు 64 వ ఏట హృద్రోగమువల్ల 19 న మరణించినారు. (స్వ. వి.)

జంటనగరాలలో దొంగతనాలు: ఇద్దరికి కఠిన శిక్ష

హైదరాబాదు, ఆగస్టు 27: (ఏ.ఎన్.ఎస్) 1973వ సంవత్సరంనుండి జంటనగరాలలో వరుసగా పదకొండు నేరాలు చేసిన రాజు అని పిలువబడే బెంగుళూరుకు చెందిన పాత కేడీ జీవనాథంకు రెండవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు ఏడాది కఠిన శిక్ష విధించారు.

రాజు వయస్సు నలభై సంవత్సరాలు వుంటుంది. అతడు ఎక్కువగా తాళం వేసి వున్న ఇళ్లల్లో దూరి దొంగతనాలు చేస్తుంటాడు. అతడు నగలు, ట్రాన్సిస్టర్లు, రేడియోలు మున్నగునవి దొంగిలించాడు. 1973లో అతడు బజారుఘాట్‌లో రు. 7000 ఖరీదైన వస్తువులు దొంగిలించాడు. 1974లో మీర్‌చౌక్‌లో రు. 30, 000 పైచిలుకు చేసే వస్తువులు దొంగిలించాడు. దొంగిలించిన వస్తువులను అతడు హైదరాబాదు, బెంగుళూరుల్లో విక్రయించేవాడు. ఈ ఏడాది మే 17న అతడిని అరెస్టు చేశారు. అతని వద్దనుండి రు. 40,000 ఖరీదు చేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

రాజు కన్నడం, తెలుగు, ఇంగ్లీషు మాట్లాడతాడు.

డివిజినల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రమణారెడ్డి ఏ. సి. పి. ((క్రైమ్స్—1) శ్రీ ఎన్. ఎస్.పి. దొరై అధ్వర్యంలో దర్యాప్తులు జరిపారు.

ఒంటరిగా వెళ్లే ఆడవారివద్దనుండి నగలు, తదితర వస్తువులు దొంగిలించే నర్సింగ్ అనే పాతికేళ్ళ యువకుడికి 6వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఎనిమిది నెలలు కఠిన శిక్ష విధించారు. నర్సింగ్ సంజీవరెడ్డి నగర్ కాలనీ, కవాడిగూడ, ముషీరాబాదు వంటి ప్రాంతాలలో ఏకాంతంగా వుండే ప్రదేశాలను ఎన్నుకునేవాడు. అక్కడ ఒంటరిగా ఎక్కడైనా ఆడవాళ్ళు కనిపిస్తే అతడు నారిమీదపడి నగలు, పర్సులు, తదితర విలువైన వస్తువులు లాక్కుని సైకిలు మీద పారిపోయేవాడు.

అతని వద్దనుండి రు. 6000 ఖరీదు చేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

మూడవ డివిజన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వసుదేవ్ ఏ. సి. పి. ((క్రైమ్స్)) శ్రీ ఎన్. ఎస్. ఏ. దొరై అధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు చేశారు.

శ్రీ కాళహస్తి తాలూకా రైతులకు ట్రాక్టర్ ఋణాలు

తిరుపతి, ఆగస్టు 26: ట్రాక్టర్ల కొనుగోలుకు సంబంధించిన ప్రపంచ బాంకు పథకంకింద చిత్తూరుజిల్లాలోని శ్రీ కాళహస్తి తాలూకాలో భూమితనఖా బాంకు ద్వారా యింతవరకు 64 మంది వ్యవసాయదారులు ట్రాక్టర్లు కొనటానికి దరఖాస్తు చేశారు.

ఈ సందర్భంలో భూమితనఖా బాంకు, ట్రాక్టర్లు కొనటానికి అప్పుపడ్డతిలో వాటిని వ్యవసాయదారులకు పంపిణీ చేయటానికి రు 35 లక్షలకు దరఖాస్తు చేసింది. వ్యవసాయదారులకి 9 శాతం వడ్డీకి ఋణం లభిస్తుంది. మొదట అతడు 15 శాతం ఋణం మాత్రమే డిపాజిట్ చేయవలసి వుంటుంది. (స్వ. వి.)

అనంతపురం సైనికుల సభ

అనంతపురం, ఆగస్టు 26: జిల్లా సైనికులు, నావికులు, వైమానికుల మండలి ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టరు, మండలి అధ్యక్షుడు శ్రీ కె. చక్రవర్తి అధ్యక్షతన సమావేశమైంది. మండలి కార్యదర్శి కెప్టెన్ డి. వి. రెడ్డి (రిటైర్డ్) 1.1.75 నుండి 30.6.75 వరకు మండలి నివేదికను సమర్పించారు.

కార్యదర్శి తన నివేదికలో రెండు సందర్భాలలో కుటుంబ పింఛన ఇవ్వాలని సిఫార్సు చేయబడిందని, ఇందులో ఒకటి గార్డియన్ షిప్ సర్టిఫికేటు లేక వాయిదాపడి వున్నదని తెల్పారు. ఆరుగురు మాజీ సిపాయిలకు రు. 30 మొదలుకుని రు. 400 దాకా ఆర్థిక సహాయం ఇవ్వబడింది. ఒకరికి కుట్టు యంత్రం ఇవ్వబడింది. ఐదుగురు మాజీ సైనికులకు సాగు చేసుకోవడానికి 22 ఎకరాల రాల భూమి కేటాయించబడింది. రు. 3190 లను రాబట్టి జమ కట్టడం జరిగింది. మాజీ సిపాయి చంద్రమవుళికి అనంతపురంలోని కిరసిన్ ఏజెన్సీ ఇవ్వబడింది.

శ్రీ చక్రవర్తి మండలి జరిపిన కృషిని సమీక్షిస్తూ, కలెక్టరు కార్యాలయానికి అనుకునివున్న స్థలాన్ని మాజీ సైనికులకు కేటాయించడం సాధ్యం కాకపోవచ్చునని చెప్పారు. ఎన్. జి. వో.ల కాలనీ సమీపంలోని స్థలాన్ని గురించి ప్రయత్నించవచ్చునని, ఆతర్వాత మాజీ సైనికుల సహకార సంఘానికి బస్సు రూట్‌కోసం దరఖాస్తుపెట్టుకోవచ్చునని ఆయన సూచించారు. (స్వ. వి.)

దక్షిణ రాష్ట్రాల చేనేత మంత్రుల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 27: దక్షిణ రాష్ట్రాల చేనేత మంత్రుల సమావేశం సెప్టెంబరు 11—12 తేదీల్లో తిరువనంతపురంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ చేనేత మగ్గాల శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ కేశవులు చేనేత సమస్యలగూర్చి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడి నిన్న రాత్రి ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు. ఇవాళ మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును ఆయన కలుసుకొని ఢిల్లీలో జరిగిన సంప్రదింపుల గూర్చి వారికి నివేదించారు.

వచ్చే నాలుగు సంవత్సరాలలో చేనేత పరిశ్రమాభివృద్ధికి కేంద్రం 64 కోట్ల రూ. లు ఖర్చు పెట్టదలిచినదని మంత్రి శ్రీ కేశవులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమను గూర్చి శ్రీ శివరామన్ కమిటీ ఇచ్చిన నివేదికను ఆమోదించినదన్నారు. దాని ప్రకారం చేనేత మగ్గాల అభివృద్ధి కమిషనర్ను నియమించడం జరుగుతుంది. చేనేత సలహా సంఘం చట్ట బద్ధమైన వ్యవస్థగా రూపొందుతుంది. ఉత్పత్తి కేంద్రాలను పెంచేందుకు, విదేశాలకు ఎగుమతి చేసే సరుకు తయారు చేసేందుకు పథకాలు పరిశీలిస్తున్నారు. కేంద్రం, రాష్ట్రం కలసి పని చేసే వ్యవస్థలో కేంద్రం పెట్టుబడి 52 లక్షల రూ. లు కాగా రాష్ట్రానికి 14 లక్షల రూ. ల దాకా ఉంటుంది. వ్యవసాయం తరువాత చేనేతయే గ్రామీణులకు ఉపయోగపడే పరిశ్రమ గనుక కేంద్రం అందుకు దోహదం చేయనున్నదని శ్రీ కేశవులు చెప్పారు.

ఉద్యోగికి వీడ్కోలు

అనంతపురం, ఆగస్టు 26 : స్థానిక కేంద్ర భూమి తనఖా బాంకు అసిస్టెంటు మేనేజరు బాలనాగిరెడ్డి నిర్మలకు బదిలీ అయిన సందర్భంలో 21 న సిబ్బంది వీడ్కోలు విందు చేశారు. ఆఫీసు మేనేజరు శ్రీ శ్రీనివాసరావు, యన్. రామరావు ప్రసంగించారు. శ్రీ బాలనాగిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కె. సూర్యనారాయణరావు వందన సమర్పణ జేశారు. (స్వ. వి.)

టెలి కమ్యూనికేషన్ జూనియర్ ఇంజనీర్లు: జయరామన్ ఉద్బోధ

హైదరాబాదు, ఆగస్టు 27 : టెలికమ్యూనికేషన్ జూనియర్ ఇంజనీర్ల ఆంధ్ర సర్కిల్ సంఘం మూడవ మహాసభకు నిన్న సాయంత్రం ఇక్కడ హైదరాబాద్ జిల్లా టెలిఫోన్ల మేనేజర్ శ్రీ ఎం. జి. జయరామన్ ప్రారంభోత్సవం జరుపుతూ, సక్రమంగా, సమర్థవంతంగా టెలికమ్యూనికేషన్‌ను తంతి తపాలా శాఖ నిర్వహించడంలో జూనియర్ ఇంజనీర్ల ప్రముఖ పాత్ర వహించవలసి వున్నదని వక్కాణించారు.

ఇంజనీరింగ్ సూపర్‌వైజర్లుగా ఇటీవలి వరకు పిలువబడుతూ వచ్చిన సిబ్బందికి జూనియర్ ఇంజనీర్ని పేరు మార్పు చేయబడడంతో వారికి నూతనోత్సాహాన్ని తంతి తపాలా శాఖ కలిగించిందనే తృప్తిపడితే కాడని, ఆ మార్పుతో వారి బాధ్యతలుకూడా పెరిగినవని వారు గుర్తించాలని ఆయన అన్నారు.

చిక్కడపల్లి కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సభకు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రత్యేకాధికారి శ్రీ గంటి సుబ్రహ్మణ్యం ప్రధాన అతిథిగా పాల్గొంటూ, సాంకేతిక రంగంలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణ్యంగా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ల వ్యవహరిస్తూ, తమ సమర్థతను పెంచుకోవాలని అన్నారు.

సమావేశానికి శ్రీ పి. రంగనాయకులు అధ్యక్షత వహించారు. శ్రీ సి. ఆర్. మూర్తి స్వాగతం చెప్పారు.

జంటనగరాల హోటళ్లవారికి కార్పొరేషన్ హెచ్చరిక

హైదరాబాదు, ఆగస్టు 27 : జంటనగరాల్లో హోటళ్లు, ఫలహారశాలలు పురపాలక సంఘ చట్టం ఏర్పరచిన నియమ నిబంధనల మేరకు సక్రమంగా వ్యవహరించాలని, లేకపోతే లైసెన్సులను రద్దు చెయ్యడం, లేదా వ్యాపారాన్ని మూసి వేయించే తీవ్రమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని పురపాలక సంఘం హెచ్చరించింది.

హైదరాబాదు పురపాలక సంఘం ఆరోగ్యశాఖ చీఫ్ మెడికల్ ఆఫీసరు శనివారం అనేక హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జంటనగరాల్లో నిర్వహింపబడుతున్న హోటళ్లు, రెస్టారెంటులు, కాంటీనులు, బార్‌లు మొదలైన పురపాలక సంఘం ఏర్పరచిన నియమనిబంధనలను పూర్తిగా అనుసరించడం లేదని ఈ తనిఖీ వల్ల తేలింది.

పొట్టు, చిట్టులలో పాయ్యలు మండించరాదని ఈ సందర్భంగా ఆయన హోటలు యజమానులకు గట్టిగా చెప్పారు.

ఈ క్రింది నియమ నిబంధనలను పూర్తిగా పాటించిన వారికే ఫలహారశాలలు నడిపే లైసెన్సులు ఇవ్వబడతాయని పురపాలక సంఘం తెలియజేస్తున్నది.

ప్రతి హోటల్‌లోను ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూలలో నోటీసు బోర్డులు వుంచాలి.

పదార్థాలు నేతితో తయారయినవా లేక నూనె, మాంసం ఎద్దుమాంసం దేనితో తయారయినదీ వివరాలు పొందుపరచాలి.

భోజనం చేసే గదిలో గాలి వెలుతురు బాగా వుండాలి. ఇవి బెడ్‌రూంలకు, డ్రాయింగ్ రూంలకు దూరంగా వుండాలి.

వంట గదిలోకి ఈగలు, దుమ్ము చొరకుండాకట్టుదిట్టమైన జర్యలు తీసుకోవాలి.

కప్పులు, సాసర్లు, ప్లేట్లు, చెంచాలు మొదలైన వాటిని 10 నిముషాలు మరుగుతున్న నీటితో వుంచి తర్వాత ఉపయోగించాలి.

నోటీసు

మెస్సర్స్ తిరుమూర్తి ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-34 వారు హిందీలో నిర్మించిన చిత్రం "దీవార్"ను తెలుగులో పునర్నిర్మించే హక్కులను మేము పొందియున్నాము. పూర్తి స్క్రిప్టు, డైలాగులు, సీనరియోలు కాపీరైట్ చట్టం క్రింద రిజిస్టరు చేయబడినవి.

ఎస్. ఎల్. నహాటా, మేనేజింగ్ పార్టనర్,
తేది 25—8—75 శ్రీ రాజశ్రీ పిక్చర్స్, సికింద్రాబాద్.





ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777

హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో

క్రొత్తది!

SUPER 777

సూపర్ 777 ఉతుకు ప్రపంచములో చమత్కారమైనది! ఇది క్రొత్త పార్టులా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కనిక పీల్చలో! మరియు! దీని ధర మామూలు బార్ పట్టులు కంటె తక్కువ కూడ!

ఒక క్రొత్త శకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్‌కి!

35వ రాజు

శ్రీరామ చిత్ర ఎమ్. సుకుమార్ సమర్పణ

ANNAPURNA

ముత్యాల ముగ్గు

alpana

టెక్నిమన్ కలర్

రచన ముళ్లపూడి. సంగీతం కె. వి. మహాదేవన్. కెమెరా ఇషాన్ ఆర్య. నిర్మాత ఎమ్వీయల్. దర్శకుడు బాపు

అన్నపూర్ణ విడుదల

సినీ నవల (రెండవ ముద్రణ) రు. 3-50. ప్రతులకు : నవోదయ పబ్లిషర్స్, విజయవాడ-2.